

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 220 | పేజీలు - 08 | వెల - 05/- | గురువారం 06-08-2026


పార్టీ బలోపేతమే ధ్యేయం.



# విదేశాలకు వెళ్లండి, కానీ తిరిగి రండి!

: విద్యార్థులకు వెంకయ్యనాయుడు దిశానిర్దేశం




● అమరావతిలో అమృత విశ్వ విద్యాపీఠం స్నాతకోత్సవం ● ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్యనాయుడు ● విద్య, వైద్యం, రాజకీయం వంటివి మిషన్లు, కమిషన్లు ఆశించేవి కావని ఉద్ఘాటన ● విదేశాలకు వెళ్లండి, నేర్చుకోండి, తిరిగి వచ్చి దేశానికి సేవ చేయాలని పిలుపు ● కృత్రిమ మేధస్సు కన్నా మానవ మేధస్సు, నిజమైన తెలివితేటలు ముఖ్యమని వెల్లడి

విద్య, వైద్యం, రాజకీయం వంటి రంగాలను ఒక పవిత్రమైన యజ్ఞంలా (మిషన్) భావించాలని, వాటి ద్వారా లబ్ధి పొందేందుకు (కమిషన్) ప్రయత్నించరాదని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు యువతకు పిలుపునిచ్చారు. అమరావతిలోని అమృత విశ్వ విద్యాపీఠం స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రసంగం తనను ఎంతగానో ఆకట్టుకుందని, అందుకే తాను సిద్ధం చేసుకున్న ప్రసంగ పత్రాన్ని పక్కనపెట్టి మనసులోని మాటలను పంచుకుంటున్నానని తెలిపారు. దేశం పట్ల అభిరుచి (జూఖుంంఱశీఅ) పెంచుకుని, అంకితభావంతో పనిచేయాలని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

**విదేశాలకు వెళ్లండి.. కానీ తిరిగి రండి**

విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే యువతకు వెంకయ్యనాయుడు తనదైన శైలిలో మూడు సూత్రాల సలహా ఇచ్చారు. "విదేశాలకు వెళ్లండి, అక్కడ ఆధునిక విజ్ఞానాన్ని నేర్చుకోండి, కానీ తప్పకుండా మాతృభూమికి తిరిగి రండి" అని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడికి వచ్చాక తల్లిదండ్రులను, తాతయ్య-నానమ్మ/అమ్మమ్మలను బాగా చూసుకోవాలని, వారితో సమయం గడపాలని సూచించారు. దేశ ప్రజల సంక్షేమం కోసం పనిచేయడం ద్వారానే జన్మభూమి రుణం తీర్చుకోగలమని ఆయన ఉద్బోధించారు.

**కృత్రిమ మేధస్సు కన్నా నిజమైన తెలివే ముఖ్యం**

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన "ఉన్నతంగా కలలు కనండి, ఉన్నత లక్ష్యాలు పెట్టుకోండి, కష్టపడి పనిచేయండి" అనే మాటలను వెంకయ్యనాయుడు గుర్తుచేశారు. కేవలం కలలు కనడం, లక్ష్యాలు పెట్టుకోవడం మాత్రమే సరిపోదని, వాటిని సాకారం చేసుకునేందుకు కఠోర

మిగతా 2లో




# 'చట్టం'తో బీసీలకు రక్షణ

● మంత్రులు సవిత, అచ్చెన్నాయుడు ● బీసీలకు మరో ఎన్నికల హామీని నెరవేర్చుతున్నాం ● బీసీ రక్షణ చట్టానికి తుదిరూపు ఇస్తున్నాం ● దేశంలోనే మొట్టమొదటిసారిగా బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్న ఏపీ : సవిత ● బీసీలను కులం, వృత్తుల పేరుతో దూషిస్తే కఠిన చర్యలు

విజయవాడ : బీసీ రక్షణ చట్టంతో వెనుబడిన వర్గాలు గౌరవ ప్రదంగా సామాజిక జీవనం కొనసాగించేలా రక్షణ కల్పిస్తున్నామని, కులం, వృత్తుల పేరుతో దూషిస్తే కఠినంగా శిక్షించేలా చట్టం రూపొందిస్తున్నామని మంత్రులు ఎస్.సవిత, అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ చట్టంపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల అభిప్రాయాలు తీసుకున్నామని, త్వరలో జిల్లా స్థాయిలోనూ బీసీ సంఘాల ప్రతినిధుల నుంచి సలహాలు తీసుకుంటామని తెలిపారు. బీసీ ముసాయిదా రక్షణ చట్టం జాతీయ బీసీ కమిషన్ దృష్టికి తీసుకెళతామని, అక్కడ అనుమతి రాగానే అసెంబ్లీలో ఆమోదానికి ప్రవేశపెడతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా బీసీ రక్షణ అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్ లో బీసీ ముసాయిదా రక్షణ చట్టంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత




# "టీవీకే తొలి బడ్జెట్‌పై స్టాలిన్ ఫైర్

● టీవీకే ప్రభుత్వ తొలి బడ్జెట్‌పై విరుచుకుపడిన స్టాలిన్ ● ఇది ద్రవిడ మోడల్ బడ్జెట్‌కు రీమేక్ అని తీవ్ర విమర్శ ● ఎన్నికల కీలక హామీలను విస్మరించారని ఆరోపణ ● డీఎంకే పథకాలకే పేర్లు మార్చారని ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్య ● అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్న ప్రతిపక్ష డీఎంకే

తమిళనాడులో కొత్తగా కొలువుదీరిన టీవీకే ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌పై డీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బడ్జెట్ పూర్తిగా నిరాశపరిచిందని, ఇందులో కొత్తదనం లేదని, దూరదృష్టితో కూడిన పథకాలు కరవయ్యాయని ఆయన విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన కీలక హామీలను

# సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా?

● సమ్మక్క సాగర్ నీళ్లను ఏపీకి ధారాదత్తం చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధపడిందన్న హరీశ్

● దీనిపై రేవంత్ నోరు విప్పాలని డిమాండ్

● తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మండిపాటు

2



# సాయికృష్ణ డెత్ కేసు: ముగిసిన సీఐ నాగరాజు సిట్ కస్టడీ




-సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో సీఐ నాగరాజు ఏడు రోజుల సిట్ కస్టడీ పూర్తి

-కీలక ప్రశ్నలపై విచారణలో నాగరాజు సహకరించలేదని సమాచారం

-నలుగురు కానిస్టేబుళ్లను ఐదు రోజుల కస్టడీకి కోర్టు అనుమతి

## జమ్మూ కశ్మీర్ మాజీ సీఎం చేతిలో తలకిందులుగా త్రివర్ణ పతాకం..




# తొలి బడ్జెట్‌లో విద్యా రంగానికి పెద్దపీట..

**పాఠశాల విద్యకే రూ.44,527 కోట్లు**

● కామరాజర్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు ● 10 వేల పాఠశాలల్లో సూపర్ క్లీన్ క్యాంపస్ పథకం ● కళాశాల విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల కోసం రూ.2,000 కోట్లు ● సంక్షేమ పథకాలకు భారీ నిధుల కేటాయింపు




అదనంగా రూ.16 వేల కోట్ల ఆదాయం రాబట్టడమే లక్ష్యం ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వ తొలి పూర్తి స్థాయి బడ్జెట్‌లో విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యం లభించింది. 2026-27

# దేవరపల్లిలో రైతులను పరామర్శించిన జగన్



- దేవరపల్లిలో పొగాకు రైతులను కలిసిన వైఎస్ జగన్
- కూటమి పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తీవ్ర ఆరోపణలు
- పొగాకుకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన
- వైసీపీ హయాంలో ఉన్న సున్నావడ్డీ, రైతు భరోసా పథకాలు రద్దు చేశారని విమర్శ
- ప్రభుత్వం సిండికేట్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తోందని జగన్ ధ్వజం

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో బుధవారం పర్యటించిన ఆయన, పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విధ్వంసం సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు.

మిగతా 2లో

# ప్రాజెక్టుల అనుమతులపై కేంద్రంతో కీలక చర్చలు

- తెలంగాణ-మహారాష్ట్రల మధ్య సమావేశం ఏర్పాటు చేయండి
- జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి

న్యూఢిల్లీ బ్యూరో :-?ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంచేందుకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని తెలిపారు. బుధవారం నాడిక్కడ శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను ఆయన ఛాంబర్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యత, ప్రాజెక్టుకు అనుమతుల మంజూరు కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాసిన లేఖ, ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జల్ శక్తికి పంపిన లేఖ విషయాన్ని సీఎం మంత్రితో ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల నుంచి 152 మీటర్ల వరకు ఎత్తుతో బ్యారేజీ నిర్మించే అంశంపై



మిగతాది 2లో

# “టీవీకే తొలి బడ్జెట్‌పై స్టాలిన్ ఫైర్

2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై స్టాలిన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. “ప్రజలు దీన్ని ఒక ‘బ్లాస్ట్’ అనుకుంటే, ఇది ‘వేస్ట్’గా తేలింది. ఇది గత ‘ద్రవిడ మోడల్’ ప్రభుత్వ బడ్జెట్‌కు రీమేక్ తప్ప మరొకటి కాదు” అని స్టాలిన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.
కొత్త ప్రభుత్వం నుంచి ప్రజలు భారీ ప్రకటనలు ఆశించారని, కానీ వారి ఆశలన్నీ అడియాసలయ్యాయని అన్నారు. “ఈ బడ్జెట్ బాంబులా పేలుతుందని అందరూ అనుకుంటే, చివరికి తుస్సుమన్న పటాసులా మారింది” అని ఆయన ఎద్దేవా చేశారు. గత డీఎంకే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకే కొత్త రంగులు పులిమి, తమవిగా ప్రచారం చేసుకుంటున్నారని ఆక్షేపించారు.
రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ బిల్లుల గందరగోళం, పెరుగుతున్న నిత్యావసరాల ధరలు వంటి ప్రధాన సమస్యలను బడ్జెట్‌లో ఏమాత్రం ప్రస్తావించలేదని స్టాలిన్ మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో టీవీకే ఇచ్చిన ప్రధాన హామీల గురించి బడ్జెట్‌లో మౌనం వహించడంపై ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.
“మహిళలకు నెలకు రూ.2,500, నిరుద్యోగ యువతకు రూ.4,000, ఏడాదికి ఆరు ఉచిత గ్యాస్ సిలిండర్లు, పంట రుణాల పూర్తి మాఫీ వంటి హామీల ఊసే లేదు” అని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రానికి దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికను అందించడంలో ఈ బడ్జెట్ విఫలమైందని స్టాలిన్ దుయ్యబట్టారు.
మరోవైపు, ప్రతిపక్ష నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కూడా బడ్జెట్‌పై విమర్శలు గుప్పించారు. గత డీఎంకే ప్రభుత్వం ప్రారంభించిన అనేక పథకాల పేర్లను మార్చి, టీవీకే ప్రభుత్వం తమవిగా చెప్పుకుంటోందని ఆయన ఆరోపించారు. చెన్నైలోని సెక్రటేరియట్‌లో బడ్జెట్ ప్రసంగం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొత్త పథకాలను తీసుకురాకుండా, పాతవాటినే కొత్త కార్యక్రమాలుగా చూపే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. ప్రభుత్వం నెరవేర్చని హామీలపై అసెంబ్లీలో నిలదీస్తామని ఉదయనిధి స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా, తంజావూరులో నటి త్రిషకు సంబంధించి చేసిన వ్యాఖ్యల కేసులో మంగళవారం పోలీసులు తనను అదుపులోకి తీసుకోవడాన్ని ఉదయనిధి ప్రస్తావించారు. బడ్జెట్ సమావేశాలకు ముందు ప్రతిపక్ష నేతగా ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా అడ్డుకునేందుకే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని డీఎంకే ఆరోపిస్తోంది. టీవీకే ప్రభుత్వం తొలి బడ్జెట్ ప్రవేశపెట్టిన కొద్ది గంటల్లోనే డీఎంకే నేతల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో, తమిళనాడు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

# ప్రాజెక్టుల అనుమతులపై కేంద్రంతో కీలక చర్చలు

వరకు ఎత్తుతో బ్యారేజీ నిర్మించే అంశంపై పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్ (సీడబ్ల్యూపీ ఆర్ఎస్) అధ్యయనం నిర్వహించిందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. సీడబ్ల్యూపీ ఆర్ఎస్ అధ్యయనం ప్రకారం... 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా, 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా ముంపులో పెద్దగా బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కేంద్ర మంత్రి పాటిల్‌ను కోరారు. అందువల్ల ఎత్తును 152 మీటర్లకు పెంచి బ్యారేజీ నిర్మాణం చేపడితే గ్రావిటీ ద్వారానే నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రావిటీ ద్వారా నీటి సరఫరాతో విద్యుత్ వినియోగం భారం ఉండదని, ఈ నేపథ్యంలో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని అభ్యర్థించారు. ఈ అంశంపై సాధ్యమైనంత త్వరగా తెలంగాణ, మహారాష్ట్రల మధ్య సమావేశం ఏర్పాటు చేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే పూర్తిగా వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు నీటి వసతి ఏర్పడుతుందని సీఎం వివరించారు. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, గడ్డం వంశీకృష్ణ, రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, ఎం.అనిల్ యాదవ్, కడియం కావ్య, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్ పాల్గొన్నారు. తొలుత సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో అధికారులతో చర్చలు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి లేఖ అందిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు. ఈ అంశంపై మొదట కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి తొలుత తెలంగాణ, మహారాష్ట్ర స్థాయి అధికారులతో చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఆ తర్వాత తెలంగాణ, మహారాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కాగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్, కేంద్ర జలశక్తి శాఖ సెక్రెటరీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. దాదాపు 10 నిమిషాలకు పైగా సాగిన ఈ సమావేశంలో తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలతో పాటు, రాష్ట్రంలోని పలు ప్రాజెక్టుల అనుమతులు, ఇతర అంశాలపై చర్చించినట్టు విశ్వసనీయంగా తెలిసింది.
?పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, ?డిండిలకు పర్యావరణ అనుమతులు ఇవ్వండి.

**కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి**

పాలమూరు-రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు సత్వరమే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉదయం పార్లమెంట్ ఎనెక్స్ లో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశమయ్యారు. దాదాపు 20 నిమిషాలకు పైగా సాగిన ఈ భేటీలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, గడ్డం వంశీకృష్ణ, రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, ఎం.అనిల్ యాదవ్, కడియం కావ్య, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టుపై రూ.36,437 కోట్లు, డిండి ఎత్తిపోతలపై రూ.3,187 కోట్లు, సీతమ్మ సాగర్‌పై రూ.1,835 కోట్లు, గౌరవెల్లి ప్రాజెక్టుపై రూ.1,350 కోట్ల నిధుల ఖర్చు చేసిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనుమతులు ఇవ్వకపోవడంతో పనులు నిలిచిపోయాయనీ, ఫలితంగా ప్రాజెక్టుల వ్యయం పెరుగుతోందని వివరించారు. సుప్రీంకోర్టు తీర్పు సానుకూలత నేపథ్యంలో ప్రాజెక్టులకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# చట్టం’తో బీసీలకు రక్షణ

సూచనలను ఇప్పటికే రూపొందించిన బీసీ ముసాయిదా రక్షణ చట్టం బిల్లులో పొందుపరుస్తామన్నారు. త్వరలో జిల్లాల్లోనూ బీసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు. తుది నివేదికను త్వరలో జాతీయ బీసీ కమిషన్ కు అందజేస్తామన్నారు. బీసీ కమిషన్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే, అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రక్షణ చట్టాన్ని సభలో ప్రవేశపెడతామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో బీసీ రక్షణ చట్టం అమలుకు కృషి చేస్తామని మంత్రి సవిత వెల్లడించారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా అన్న ఎన్టీఆర్ పార్టీ ని స్థాపించారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ సైతం బీసీలను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేలా వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. బీసీలు సమాజానికి బ్యాక్ బోన్లు అని వ్యక్తులు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ అని మంత్రి సవిత తెలిపారు.
లిబీసీలను వేధించిన గత ప్రభుత్వం: మంత్రి అచ్చెన్నాయుడులి బీసీ రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మా పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు అండగా ఉంటూ వస్తున్నారన్నారు. వారు కుల వివక్షకు గురికాకుండా ఉండాలని భావించి బీసీ రక్షణ చట్టానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. దేశంలో ఎన్నో చట్టాలున్నా బీసీల రక్షణకు చట్టం లేదన్నారు. గత ప్రభుత్వ మధ్య పాలనలో బీసీలు తీవ్ర అన్యాయానికి గురయ్యారన్నారు. మంత్రి నారా లోకేశ్ పాదయాత్ర సమయంలో బీసీలు తమ కష్టాలను ఆయన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఆనాడే బీసీ రక్షణ చట్టం తీసుకొస్తామని మంత్రి నారా లోకేశ్ ప్రకటించిన విషయాన్ని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ బీసీ రక్షణచట్టాన్ని తీసుకొస్తున్నామన్నారు. రెండేళ్ల నుంచి బీసీ రక్షణ చట్టం గురించి చర్చిస్తూ వస్తున్నామన్నారు. శాసనసభలో డ్రాఫ్ట్ బిల్లు ఆమోదించే ముందే కేంద్ర జాతీయ బీసీ కమిషన్ సలహాలు కూడా తీసుకుంటామన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. ఆ రిజర్వేషన్లను 27 శాతానికి సీఎం చంద్రబాబునాయుడు పెంచారన్నారు. ప్రభుత్వం మారాక గత ప్రభుత్వం లో బలహీన వర్గాలపై కక్ష కట్టి రిజర్వేషన్లు తగ్గించారని మండిపడ్డారు. న్యాయస్థానాలు చెప్పాయని బీసీ రిజర్వేషన్లను తగ్గించేశారని, కాని, పైకోర్టుకు వెళ్లి గత ప్రభుత్వం న్యాయ పోరాటం చేయలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే, రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో డెడికేటెడ్ బీసీ కమిషన్ వేశామన్నారు. బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచేలా కృషి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అంతకుముందు మంత్రి సవిత నేతృత్వంలో జరిగిన సమావేశంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. బీసీ రక్షణ చట్టం పటిష్టంగా ఉండేలా రూపొందించాలని సూచించారు. బీసీలను వృత్తులపరంగా, కులాల పరంగా దూషించకుండా ఉండేలా చట్టం అమలు చేయడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశం లో మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎండీ ఫరూక్, ప్రభుత్వ విప్ లు కాల్వ శ్రీనివాసులు, బొమ్మిడి నాయకర్, పలువురు ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, గల్లా మాధవి, కాగితపు కృష్ణప్రసాద్, పితాని సత్యనారాయణ, గౌతు శిరీషా, చదలవాడ అరవింద బాబు, కూన రవికుమార్, కందికుంట వెంకటప్రసాద్, బొగ్గు రమణమూర్తి, గోండు శంకర్, మామిడి గోవిందరావు సహా ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, గాదె శ్రీనివాసులు నాయుడు, బీద రవిచంద్రయాదవ్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున రావు, అడిషనల్ డైరెక్టర్ డి. చంద్రశేఖర్ రాజు, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ జి. భీమ్ శంకర్ రావు, పలువురు న్యాయనిపుణులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. వర్చువల్ లో మంత్రులు సత్యకుమార్ యాదవ్, అనిత, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యే లోకం నాగమాధవి పాల్గొని పలు సలహాలు సూచనలు అందజేశారు.

# సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా?

కర్ణాటకలో జరిగిన ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ అనంతరం సమ్మక్క-సారక్క (సమ్మక్క సాగర్)



ప్రాజెక్టుకు చెందిన తెలంగాణ వాటా నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు దారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధపడిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... తెలంగాణ ప్రజలకు సంబంధించిన అత్యంత కీలకమైన నీటి హక్కులపై కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
కర్ణాటకలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంల సమావేశం, తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవం తర్వాత సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి మన రాష్ట్రానికి చెందిన 47 టీఎంసీల వాటాను ఏపీ కోసం వదులుకోవడానికి సిద్ధపడ్డారనే వార్తలు నెట్టింట వ్యాపిస్తున్నాయని... దీనిపై సీఎం రేవంత్ రెడ్డి నోరు విప్పాలని డిమాండ్ చేశారు. గోదావరి నదీ యాజమాన్య బోర్డు అజెండాలో సమ్మక్క సాగర్‌కు 47 టీఎంసీలు కేటాయించే ప్రసక్తే లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసినా, ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనీసం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని మండిపడ్డారు.
తమ కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే సమ్మక్క సాగర్ 47 టీఎంసీల ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రకాల కేంద్ర అనుమతులు తీసుకొచ్చామని హరీశ్ రావు గుర్తుచేశారు. ఆఖరికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గానికి కూడా ఫలాలను అందించే ఈ నీటి కేటాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా వదులుకుంటుందని ప్రశ్నించారు.
చంద్రబాబు మళ్లీ తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు కుట్రలు పన్నుతున్నారని, తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకునేలా కేంద్రానికి లేఖలు రాయడమే కాకుండా బోర్డు సమావేశాల్లో పాత అనుమతులను రద్దు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణకు నీటి విషయంలో అన్యాయం జరిగితే సహించేది లేదని, జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబును ఈ సందర్భంగా హెచ్చరించారు.

## సాయికృష్ణ డెత్ కేసు: ముగిసిన సీఐ నాగరాజు సిట్ కస్టడీ

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సాయికృష్ణ లాకప్ డెత్ కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడైన సీఐ నాగరాజు ఏడు రోజుల సిట్ కస్టడీ బుధవారంతో ముగిసింది. మరోవైపు, ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురు కానిస్టేబుళ్లను ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించేందుకు సిట్‌కు విజయవాడ కోర్టు అనుమతి ఇచ్చింది. గత ఏడు రోజులుగా సిట్ అధికారులు సీఐ నాగరాజును విచారించారు. అయితే, సాయికృష్ణను ఎందుకంత క్రూరంగా హింసించారు, వ్యక్తిగత గొడవలు ఏమైనా ఉన్నాయా, మృతదేహం ఏమైంది? అనే కీలక ప్రశ్నలకు ఆయన నుంచి సరైన సమాధానాలు రాలేదని, చాలా వరకు విచారణకు సహకరించలేదని విశ్వసనీయ వర్గాల సమాచారం. కస్టడీ గడువు ముగియడంతో, వైద్య పరీక్షల అనంతరం నాగరాజును అధికారులు తిరిగి కోర్టులో హాజరుపరచనున్నారు. ఇదిలా ఉండగా, ఈ కేసులో భాగమైన హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, నాని, సాంబయ్యతో పాటు కానిస్టేబుల్ బాబూరావును సిట్ కస్టడీకి అప్పగిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 5 నుంచి 9 వరకు ఐదు రోజుల పాటు వీరి విచారణ జరగనుంది. ప్రస్తుతం వేర్వేరు సబ్ జైళ్లలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న వీరిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సాయికృష్ణ అదృశ్యం, మృతదేహాన్ని మాయం చేయడం వంటి అంశాలపై వీరి నుంచి కీలక సమాచారం రాబట్టడమే లక్ష్యంగా సిట్ దర్యాప్తు కొనసాగించనుంది. కానిస్టేబుళ్ల విచారణకు కోర్టు పలు ముఖ్యమైన షరతులు విధించింది. విచారణ సమయంలో నిందితులను శారీరకంగా గానీ, మానసికంగా గానీ ఇబ్బంది పెట్టరాదని స్పష్టం చేసింది. మొత్తం విచారణ ప్రక్రియను ఆడియో, వీడియో రికార్డింగ్‌తో కూడిన సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో జరపాలని ఆదేశించింది. విచారణ పూర్తయిన తర్వాత ఆగస్టు 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు నలుగురినీ తిరిగి కోర్టులో హాజరుపరచాలని న్యాయస్థానం ఆదేశించింది. సీఐ విచారణ ముగియడం, కానిస్టేబుళ్ల విచారణ మొదలవ్వడంతో ఈ కేసులో దర్యాప్తు మరింత వేగవంతం కానుంది.

## దేవరపల్లిలో రైతులను పరామర్శించిన జగన్

పొగాకు బ్యారన్లను పరిశీలించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు. “మా ప్రభుత్వ హయాంలో కిలో పొగాకుకు సగటున రూ.289 ధర పలికింది. కొందరు రైతులు రూ.365 వరకు కూడా పొందారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చాక ధర రూ.236కు పడిపోయింది. పెట్టుబడి ఖర్చులు పెరుగుతుంటే, గిట్టుబాటు ధర తగ్గిపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు” అని జగన్ అన్నారు. ప్రభుత్వం కేవలం 21 శాతం పంటను మాత్రమే కొనుగోలు చేసిందని, మిగిలిన పంట విషయంలో వ్యాపారులు, సిండికేట్లతో కుమ్మక్కై రైతులను దగా చేస్తోందని విమర్శించారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడని జగన్ వెల్లడించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ప్రభుత్వ ప్రతినిధులు ఎవరూ వెళ్లకపోవడం దారుణమన్నారు. తమ హయాంలో అమలు చేసిన సున్నా వడ్డీ రుణాల పథకాన్ని, రైతు భరోసా కింద అదనంగా ఇచ్చే సహాయాన్ని రద్దు చేశారని, ఉచిత పంటల బీమాను కూడా ఎత్తివేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.

## విదేశాలకు వెళ్లండి, కానీ తిరిగి రండి

చేసుకునేందుకు కఠోర శ్రమ ఎంతో అవసరమని నొక్కిచెప్పారు. తన చిన్ననాటి అనుభవాలను పంచుకుంటూ, “నేనేమీ స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీల్లో చదువుకోలేదు. రోజూ 4 కిలోమీటర్లు నడిచి బడికి వెళ్లేవాడిని. అప్పట్లో పలకలు కూడా ఉండేవి కావు, ఇసుకపైనే అక్షరాలు దిద్దేవాళ్లం. గురువులు మాకు కేవలం జ్ఞానాన్ని మాత్రమే కాకుండా, సంస్కృతిని కూడా నేర్పారు” అని వివరించారు. ప్రస్తుతం ప్రపంచమంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) గురించి మాట్లాడుతోందని, కానీ మనకు కావాల్సింది రియల్ ఇంటెలిజెన్స్ (నిజమైన తెలివితేటలు), హ్యూమన్ ఇంటెలిజెన్స్ (మానవ మేధస్సు) అని ఆయన అభిప్రాయపడ్డారు. కంప్యూటర్‌తో తక్కువ సమయం గడపాలని యువతకు హితవు పలికారు. ఒకప్పుడు నలంద, తక్షశిల, విక్రమశిల వంటి గొప్ప విశ్వవిద్యాలయాలతో భారతదేశం ‘విశ్వగురువు’గా వెలుగొందిందని గుర్తుచేశారు. ప్రకృతి, సంస్కృతితోనే భవిష్యత్తు “ప్రకృతి, సంస్కృతి.. ఈ రెండూ మన ఉజ్వల భవిష్యత్తుకు ఆధారం” అని వెంకయ్యనాయుడు అన్నారు. ప్రకృతితో మమేకమై జీవించాలని, సూర్యోదయంతో పాటు మేల్కొని పనులు ప్రారంభించి, సూర్యాస్తమయం లోపు పూర్తిచేసుకోవాలని సూచించారు. ఎదురయ్యే సవాళ్లను ఆత్మవిశ్వాసం, దృఢ సంకల్పంతో ఎదుర్కొని, కష్టపడి పనిచేస్తే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆయన విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.

## తొలి బడ్జెట్‌లో విద్యా రంగానికి పెద్దపీట..

ఆర్థిక సంవత్సరానికి పాఠశాల విద్య కోసం రూ.44,527 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ఎన్.మారీ విల్సన్ ప్రకటించారు. 9 నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం ‘పెరుంతలైవర్ కామరాజర్ మోడల్ స్కూల్స్’ పేరుతో ఆధునిక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యతో పాటు భోజనం, వసతి, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తారు. ఈ పథకానికి మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ.125 కోట్లు కేటాయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాల మెరుగుదలకు ‘సూపర్ క్లీన్.. సూపర్ క్యాంపస్’ పథకం కింద రూ.129 కోట్లు కేటాయించారు. తొలి దశలో 10 వేల ప్రభుత్వ పాఠశాలల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఉన్నత విద్యనభ్యసించేవాళ్లకు ‘వెట్రి ల్యాప్‌టాప్ పథకం’ కింద ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేసేందుకు రూ.2,000 కోట్లు కేటాయించారు. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టే అవగాహన కార్యక్రమాలకు రూ.7 కోట్లు కేటాయించారు. సంక్షేమ పథకాలకూ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించే శిశువులకు ఒక గ్రాము బంగారు ఉంగరం అందించే పథకానికి రూ.560 కోట్లు కేటాయించింది. పెళ్లి రోజు వధువుకు ఎనిమిది గ్రాముల బంగారు నాణెం, పట్టు చీర అందించే పథకానికి రూ.812 కోట్లు ప్రతిపాదించింది. రాష్ట్ర అప్పులు గత ఐదేళ్లలో రెట్టింపు అయ్యాయని మంత్రి తెలిపారు. అదనంగా రూ.16 వేల కోట్ల ఆదాయం రాబట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## జమ్మూ కశ్మీర్ మాజీ సీఎం చేతిలో తలకిందులుగా త్రివర్ణ పతాకం..

జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ జాతీయ జెండాను తలకిందులుగా పట్టుకున్న ఘటన రాజకీయంగా తీవ్ర వివాదానికి దారితీసింది. శ్రీనగర్‌లో ఆర్టికల్ 370, 35ఏ రద్దు వార్షిక దినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన నిరసనలో ఆమె చేతిలో త్రివర్ణ పతాకం తలకిందులుగా కనిపించింది. దీనిపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. నిరసన కార్యక్రమంలో మెహబూబా ముఫ్తీ జాతీయ జెండాతో పాటు జమ్ముకశ్మీర్ పాత రాష్ట్ర జెండాను కూడా చేతిలో పట్టుకున్నారు. అయితే జాతీయ జెండాలో పైభాగంలో ఉండాల్సిన కాషాయ రంగు కిందకు రావడం కనిపించింది. భారత జెండా నియమావళి ప్రకారం జాతీయ పతాకాన్ని నిర్ణీత విధానంలోనే ప్రదర్శించాలి. తలకిందులుగా ప్రదర్శించడం నిబంధనలకు విరుద్ధంగా పరిగణిస్తారు. ఈ ఘటనపై కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ తీవ్రంగా స్పందించారు. మెహబూబా ముఫ్తీ ఉగ్రవాదులకు మద్దతుగా వ్యవహరించారని ఆరోపిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్టికల్ 370 రద్దుతో దేశంలో “ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం” అమల్లోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. బీజేపీ ఎంపీ సత్‌పాల్ శర్మ కూడా ఆమె జాతీయ జెండాను అవమానించారని ఆరోపిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మరోవైపు కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే మాత్రం ఘటనను ముందుగా పరిశీలించాలని అభిప్రాయపడ్డారు. ఉద్దేశపూర్వకంగా చేశారా, పొరపాటున జరిగిందా అనేది నిర్ధారించాల్సి ఉందన్నారు. జాతీయ జెండాను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇదే సమయంలో ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ, గతంలో పీడీపీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీజేపీ ఇప్పుడు విమర్శించడం ఎందుకని ప్రశ్నించారు.

## రాయలసీమ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వైసీపీ నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి..



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల నియోజకవర్గ గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామం వైసిపి నాయకులు రాజశేఖర్ రెడ్డి జనార్ధన్ రెడ్డికి కానాల దగ్గర యాక్సిడెంట్ అయిందని , వారిని నేడు మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి రాయలసీమ హాస్పిటల్ నందు పరామర్శించారు... మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# పార్టీ బలోపేతమే ధ్యేయం.

**-38వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణ పరిధిలోని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ లో ప్రతినెల మొదటి బుధవారం నిర్వహించే తెలుగుదేశం పార్టీ యూనిట్ కార్యకర్తల



సమావేశం ఉత్సాహ వాతావరణంలో జరిగింది.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు, నంద్యాల ఎమ్మెల్యే,రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్,వారి కుమారులు ఎన్ ఎం డి.ఫిరోజ్, ఎన్ ఎం ఉ.ఫయాజ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాటికొండ బుగ్గరాముడు మాట్లాడుతూ ప్రతినెల బుధవారం రోజున వార్డు పరిధిలో నిర్వహించే ఈ సమీక్షలో భాగంగా క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు.అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సమస్యల పరిస్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు. అదేవిధాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో మన వార్డు నందు తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయ్యాలి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆత్మనిర్భరతో మేలైన పంట ఉత్పత్తి





బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 5 :బండి ఆత్మకూరు మండల పరిధిలోని ఈర్నపాడు, మణికంఠపురం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ, చౌడు భూములు తక్కువ సారవంతమైన భూములను పచ్చిరొట్ట ఎరువుల సాగుతో స్వయంగా సారవంతంగా మార్చుకోవచ్చని తెలిపారు. పంట భూముల్లో జీలుగు విత్తనాలు వేసిన 25 నుండి 30 రోజుల్లోనే పంటలు కలయదున్ని ఎకరాకు 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ దుక్కిలో చల్లి మొక్కల అవశేషాలు త్వరగా కుళ్ళి నాణ్యమైన మారుతుందని అన్నారు. పచ్చిరొట్ట ఎరువుల ద్వారా నేల భౌతిక రసాయన జీవ లక్షణాలను వృద్ధి చెందుతాయి నీటినిలువ సామర్థ్యం పెంచడమే కాకుండా తక్కువ ఖర్చుతో సేంద్రియ పదార్థాన్ని అందిస్తుంది. జీలుగా మొక్కల వేళ్ళల్లో నత్రజని స్థిరీకరణ అధికంగా ఉండడం వల్ల నేలకు సహజ మిత్రులైన వానపాముల ఉత్పత్తి విపరీతంగా పెరుగుతుంది. క్యాల్షియం వంటి అవసరమైన సూక్ష్మ పోషకాలను పంటకు లభిస్తాయని ఏఓ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆత్మనిర్భర పథకంతో పప్పు దినుసుల విస్తీర్ణం మరియు ఉత్పత్తి పెరుగుతుందని ఏఓ తెలిపారు. వెటర్నరీ డాక్టర్ జోష్ణ దేవి మాట్లాడుతూ రైతులు పాడి మేత కొరకు స్వయంగా బహు వార్షిక పశుగ్రాసాలను సాగు చేసుకోవాలని , బోరు బావులు కలిగిన పాడి రైతులు సిహెచ్ 1 జొన్న నేపియర్ గడ్డి44 సూపర్ నేపియర్ వంటి గడ్డి జాతుల పశుగ్రాసాలు సాగు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మయ్య నాంకీ బాయ్ వెటర్నరీ అసిస్టెంట్ సమీరా పలువురు రైతులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు



మహానంది, పల్లె వెలుగు కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి,మహానంది దేవస్థానం ఛైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన సంక్షేమం, అభివృద్ధి పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమం, గ్రామాల అభివృద్ధి అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేశమన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ లక్ష్యం పేద ప్రజల అభివృద్ధే: ఎన్డీఏ నాయకురాలు కమ్మరి పార్వతమ్మ

**కల్లూరు 41వ వార్డులో '2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి -- సంక్షేమం' కార్యక్రమం ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేసిన నాయకులు**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ అన్నారు. బుధవారం కల్లూరు మండలం 41వ వార్డు పరిధిలోని బీసీ కాలనీ నిర్మల కిరాణం లైన్‌లో "2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి -- సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై రూపొందించిన కరపత్రాలను స్థానికులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ... ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ అందించే దీపం-2, స్త్రీ శక్తి, ఆటో డ్రైవర్ల సేవలో, అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం వంటి పథకాలు ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుస్తున్నాయని వివరించారు. వీటితో పాటు రూ. 5లకే భోజనం అందించే అన్నా క్యాంటీన్లు, పేదలకు రూ. 5 లక్షలతో గృహ నిర్మాణాలు, ఉచిత వైద్య సేవలు అందించే ఎన్టీఆర్ వైద్యసేవ, మత్స్యకారులకు ఏటా రూ. 20,000 సాయం వంటి ఎన్నో పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌చార్జి సుతారు రాఘవేంద్ర, 41వ వార్డు ఇన్‌చార్జి నాగేశ్వరరావు, క్లస్టర్ కో-కన్వీనర్ కాసాని మహేష్ గౌడ్, సీనియర్ కార్యకర్త ఇమ్మానియేల్, యూనిట్ ఇన్‌చార్జి ఖాదర్ వలి, బూత్ ఇన్‌చార్జులు బాలకృష్ణ, సుబ్బరాయుడు, వెంకటేష్, ఆటో శేఖర్, అనిల్, పలువురు టీడీపీ నాయకులు, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైలం జలాలపై రాయలసీమ హక్కు..

# పోతిరెడ్డిపాడు నుండి వెంటనే నీటిని విడుదల చేయాలి.

**☛విద్యుత్ ఉత్పత్తి పేరుతో దోపిడీ ఆపండి..**

**శ్రీశైలంలో 854 అడుగుల నీటిమట్టాన్ని కాపాడాలి.**

**☛రాయలసీమ సాగునీటి సాధన సమితి.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. శ్రీశైలం రిజర్వాయర్ నుండి కృష్ణా జలాలను తక్షణమే విడుదల చేసి, రాయలసీమలో తాగునీటి ఎద్దడిని తీర్చడమే కాకుండా ఎండిపోతున్న ఆరుతడి పంటలను, పశుసంపదను రక్షించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, యర్రం శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కెసి కెనాల్, తెలుగుగంగ, ఎస్సార్ బీసీ పరిధిలోని ఆయకట్టు రైతులతో కలిసి నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్, తెలుగుగంగ, కేసీ కెనాల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు (ఈ ఈ) వినతిపత్రం అందజేశారు.

?గత వర్షాకాలంలో శ్రీశైలం రిజర్వాయర్‌కు 2,000 టీఎంసీలకు పైగా కృష్ణా జలాలు వచ్చినప్పటికీ, విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని దిగువకు విడుదల చేయడం వల్ల జలాశయంలో 'క్యారీ ఓవర్' నిల్వలను సంరక్షించలేకపోయారని రైతు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దాని ఫలితంగానే ఈ సంవత్సరం తీవ్రమైన తాగు, సాగునీటి సంక్షోభం ఎదురవుతోందని తెలిపారు. ప్రస్తుతం ఎగువన కర్ణాటక పరివాహక ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల వల్ల శ్రీశైలం జలాశయానికి వరద నీరు చేరుతోందని, ఈ తరుణంలో రాయలసీమ ప్రాజెక్టులకు తక్షణమే నీటిని వదలాలని అధికారలకు విజ్ఞప్తి చేశారు.

? పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ఎస్ ఆర్ బి సి, కేసీ కెనాల్, తెలుగుగంగ, గాలేరు-నగరి ప్రాజెక్టులతో అనుసంధానమైన రిజర్వాయర్లు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, గ్రామీణ చెరువులకు తక్షణమే నీటిని విడుదల చేయాలని నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ౧ల్యాల ఎత్తిపోతల పథకం ద్వారా హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు వెంటనే నీటిని పంపింగ్ చేసి, దాని పరిధిలోని రిజర్వాయర్లు, చెరువులను నింపే కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టి త్రాగునీటి ఎద్దడిని నివారించాలని కోరారు.

అనంతరం రైతు నాయకులు మాట్లాడుతూ.. పులిచింతల, పట్టిసీమ ఎత్తిపోతల పథకాల వల్ల కృష్ణా డెల్టా అవసరాలను ప్రత్యామ్నాయ వనరుల ద్వారా తీర్చే అవకాశం ఏర్పడినందున, శ్రీశైలం జలాశయంపై పడే ఒత్తిడి తగ్గిందనీ, ఈ పరిస్థితిని రాయలసీమకు శాశ్వత ప్రయోజనంగా మలచి, శ్రీశైలంలో సంరక్షించే ప్రతి నీటి బొట్టునూ రాయలసీమ తాగు, సాగునీటి భద్రతకు వినియోగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

?రాయలసీమ ప్రజల చట్టబద్ధమైన జలహక్కులను పరిరక్షిస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఉత్తర్వులు జారీ చేయాలని, లేనిపక్షంలో రైతాంగం తరఫున పోరాటాన్ని ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందిరైతు సమాఖ్య అధ్యక్షుడు బెక్కం రామసుబ్బారెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, కెసి కెనాల్ పరిరక్షణ సమితి నాయకులు దామోదర్ రెడ్డి, తెలుగుగంగ పరిరక్షణ సమితి నాయకులు సదాశివరెడ్డి, కెసి కెనాల్ పరిరక్షణ సమితి నాయకులు చిన్న రామకృష్ణారెడ్డి, బంగారు చిన్న కొండన్న, కృష్ణమోహన్ రెడ్డి, పెద్దన్న, భాస్కర్ రెడ్డి, బక్క వుశేని, పిట్టల మదార్ సాబ్, మహిపాల్ రెడ్డి, పట్నం రాముడు, శివరామిరెడ్డి మరియు తెలుగుగంగ, ఎస్ ఆర్ బి సి, కేసీ కెనాల్ ఆయకట్టు పరిధిలోని పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రతిరోజు కొనసాగుతున్న 'స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహణ.

**-రోడ్డు ప్రమాదాల నివారణ,ప్రజల భద్రతే లక్ష్యంగా విస్తృత తనిఖీలు.**





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించుటకు ప్రతిరోజు జిల్లాలోని ప్రధాన రహదారులలో స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహించడంతో పాటు వాహనాలు తనిఖీ చేయాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో ప్రైవేట్ వాహనాలు,ఆర్టీసి ట్రావెలింగ్ బస్సులలో ముఖ్యంగా రాత్రి పూట తిరిగే వాహనాలలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు మరియు సరైన భద్రతా చర్యలు,జాగ్రత్తలు పాటించాలని బస్సులలో తనిఖీలు నిర్వహిస్తున్నారు.

నంద్యాల జిల్లా పోలీసులు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు జిల్లా రాత్రిపూట తిరిగే వాహనాలను ఆపి "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

కడప మరియు నంద్యాల హైవేలో,కర్నూలు మరియు విజయవాడ వెళ్ళే హైవేలో నంద్యాల నుండి కర్నూలు ఎన్ హెచ్ 44 హైవే,కర్నూలు నుండి బెంగుళూరు వైపు వెళ్ళే వాహనాలు మరియు జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలను ఆపి "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యాక్రమం నిర్వహించడం జరిగింది.

అంతేకాక వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు, డ్రైవర్‌ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలిస్తున్నారు.

వాహనాలు నడిపే సమయంలో ప్రమాదాలు జరగకుండా జాగ్రతలు తీసుకోవాలని డ్రైవర్లకు గుర్తు చేస్తున్నారు. వాహనాలను అతి వేగంతో నడపకుండా, రాంగ్ రూట్ లో వెళ్ళకుండా, పరిమితికి మించి ప్రయాణీకులకు ఎక్కించుకునే డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా పోలీసులు తెలియజేశారు.

# మహిళల భద్రత, సైబర్ నేరాలు, శక్తి యాప్, మాదకద్రవ్యాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన.

**అత్యవసర పరిస్థితుల్లో డయల్-112, శక్తి యాప్ వినియోగంపై సూచనలు.**






పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు మరియు శక్తి టీం పోలీస్ అధికారులు మహిళల భద్రత, విద్యార్థుల రక్షణ, సైబర్ నేరాల నివారణ మరియు సామాజిక చైతన్యంపై విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా పోలీస్ అధికారులు నంద్యాల పట్టణ కేంద్రంలో గల గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ టేక్కే, ఆర్టీసీ బస్టాండ్, ముఖ్యమైన కూడళ్ళు, షాపింగ్ మాల్స్, కొత్తపల్లి కే జి బి వి స్కూల్, జిల్లాలోని స్కూల్ మొదలగు ప్రాంతాలలో మహిళలు /చిన్నపిల్లల భద్రత కోసం శక్తి టీం బృందం వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ప్రత్యేక గస్తీని నిర్వహించడం జరుగుతుంది.

ఈ సందర్భంగా విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, మహిళల భద్రత, శక్తి యాప్ వినియోగం, లోన్ యాప్ మోసాలు, ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు, సైబర్ నేరాలు, మోసపూరిత ఫోన్ కాల్స్, ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్, డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలు, చైల్డ్ పోర్నోగ్రఫీకి సంబంధించిన చట్టపరమైన పరిణామాలు, అపరిచిత లింకులు, వీడియో కాల్స్ ప్రమాదాలు, సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలపై సమగ్రంగా వివరించారు.

అలాగే బాల్య వివాహాల దుష్పరిణామాలు, మహిళల అక్రమ రవాణా (విమెన్ ట్రాఫికింగ్), మహిళలపై నేరాల నివారణ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, ట్రాఫిక్ నిబంధనలు మొబైల్ ఫోన్‌లు మరియు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు.

మంచి వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, మంచి స్నేహాలు, సత్ప్రవర్తన, మంచి అలవాట్లు అలవరచుకోవాలని సూచిస్తూ, సమాజంలో మహిళలు మరియు చిన్నారులపై ఇటీవల జరుగుతున్న ఘటనలను ఉదాహరణలుగా వివరించి విద్యార్థులను అప్రమత్తం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా, మొబైల్ ఫోన్‌లను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద సంఘటనలు, మహిళలపై వేధింపులు, సైబర్ మోసాలు లేదా ఇతర నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే డయల్-112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, అలాగే శక్తి యాప్ ద్వారా పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు మరియు శక్తి టీం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట.

**☛ఆగష్టు 6 నుండి 15 వరకు సిపిఐ ప్రచార పాదయాత్రలు.**

**☛ఆగష్టు 17 న కలెక్టరేట్ ముట్టడి ?.**

**☛సీపీఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న 'చలో ఢిల్లీ'.**




పల్లె వెలుగు నంద్యాల రూరల్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిరంకుశ, ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ సమరశంఖం పూరించింది. సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఆగష్టు 6 నుండి 15 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార పాదయాత్రలు, ఆగష్టు 17న కలెక్టరేట్ ముట్టడి, ఆగష్టు 17 నుండి 28 వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచార ఆందోళన కార్యక్రమాలు, సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో 'చలో ఢిల్లీ' బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పార్టీ నేతలు ప్రకటించారు. ఈ పోరాట కార్యక్రమాలను జిల్లా ప్రజలు, కార్మికులు, రైతులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం నంద్యాల పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, ప్రజా సంఘాల బాధ్యులతో కలిసి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్. రంగా నాయుడు ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు.

?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం దేశాన్ని ఆర్థిక, సామాజిక సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచి నిత్యావసర ధరలు ఆకాశాన్నంటేలా చేయడంతో రూపాయి విలువ రోజురోజుకూ పడిపోతోందన్నారు. నిరుద్యోగ రహిత భారత్ అని నమ్మబలికి, నీట్ పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తును తూర్పారబట్టారని, దీనిపై జంతర్ మంతర్ వద్ద 45 రోజులుగా జరిగిన పోరాటం దేశమంతటినీ కదిలించిందన్నారు. గతంలో 700 మంది రైతుల ప్రాణాలు బలిగొన్న మోడీ ప్రభుత్వం, ప్రస్తుతం సిబిఐ, ఈడీ వంటి రాజ్యాంగ వ్యవస్థలతో పాటు న్యాయస్థానాలను సైతం తప్పుదారి పట్టిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు.

?మరోవైపు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా అదే ప్రజా వ్యతిరేక బాటలో పయనిస్తోందని ధ్వజమెత్తారు. ప్రచార ఆర్భాటాల కోసం వందల కోట్లు తగలేస్తున్న పాలకులు, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. భోగాపురం విమానాశ్రయం పర్యటన పేరుతో ప్రచారానికే రూ.30 కోట్లు తగలేసిన చంద్రబాబు, ఆ నిధులలో కొంత భాగం కేటాయించి నంద్యాలలోని అలగనూరు రిజర్వాయర్‌ను అభివృద్ధి చేస్తే వేలాది మంది రైతులకు సాగునీరు అందేదని హితవు పలికారు. జిల్లాలోని డోన్, ఆత్మకూరు, నందికొట్కూరు నియోజకవర్గాలు తీవ్ర కరువు కోరల్లో చిక్కుకున్నా పాలకులకు పట్టడం లేదన్నారు. ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా పంటల బీమా ప్రీమియం పొరుగున ఉన్న కర్నూలు జిల్లాలో ఎకరానికి రూ.44 ఉంటే, నంద్యాల జిల్లా రైతులకు మాత్రం రూ.450గా నిర్ణయించి నడ్డివిరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగ భృతి హామీ ఏమైందో చెప్పకుండా జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు స్వప్రయోజనాల కోసం తాపత్రయపడుతున్నారని ఆరోపించారు.

?ఉద్యోగాలు, ఉచిత విద్య-వైద్యం, రైతన్నలకు చలామణి అయ్యే చట్టబద్ధ మద్దతు ధర, మహిళా రక్షణ, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, దళితులు, మైనార్టీల హక్కుల రక్షణే ధ్యేయంగా ఈ పోరాటాలు సాగుతాయన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రజా వ్యతిరేక పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఆగష్టు 6 నుండి 15 వరకు జరిగే ప్రచార పాదయాత్రలను, ఆగష్టు 17న తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని, 17 నుండి 28 వరకు ప్రజా సంఘాల ప్రచార ఆందోళనలను మరియు సెప్టెంబర్ 1న జరిగే 'చలో ఢిల్లీ'ని జయప్రదం చేసి పాలకుల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ సుంకయ్య, మోటా, రాముడు, సిపిఐ నాయకులు సోమన్న, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, సామేలు, లక్ష్మీదేవి, రజిత, హరినాథ్, శివయ్య, నాగరాజు, ఎరిస్వామీ, ప్రతాపు, పి రాజు, సుశీలమ్మ, ప్రభాకర్, బాల నరసింహులు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ నియోజకవర్గంలో విజయవంతంగా ముగిసిన రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్-ఏబీవీపీ



బద్వేల్, ఆగస్ట్ 5 ( పల్లె వెలుగు)రాష్ట్రంలోని విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆగస్టు 5న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్ బద్వేల్ నియోజకవర్గంలో పూర్తిగా విజయవంతమైంది. ఈ బంద్‌లో భాగంగా నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలను ఏబీవీపీ నాయకులు విజయవంతంగా బంద్ చేయించారు.?ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు అభిలాష్ మాట్లాడుతూ...రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 6,800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీతో సహా అన్ని కోర్సుల ప్రవేశాలను తక్షణమే పూర్తిచేసి, విశ్వవిద్యాలయాలకు ఉమ్మడి అకాడమిక్ క్యాలెండర్‌ను ప్రకటించాలని కోరారు. అలాగే సంక్షేమ వసతిగృహాలకు పక్కా భవనాలు నిర్మించాలని,జీవో నంబర్ 77ను రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.కార్పొరేట్, ప్రైవేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపట్టిన ఈ బంద్‌కు సహకరించిన ప్రతి కళాశాల యాజమాన్యానికి,విద్యార్థులకు ఏబీవీపీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని,లేనిచో రానున్న రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చంద్ర, హర్ష, కార్తీక్, శివ, చందు,బ్రాహ్మయ్య, ముని, మహేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజముద్రతో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

దొర్నిపాడు ఆగస్టు 5 పల్లె వెలుగు న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పొలాలకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పొందుపరిచి రాజముద్రతో



కూడుకున్న పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించాలని సీఎంఆదేశాలతో బుధవారండిప్యూటీ తాసిల్దార్ మాధవ ఆధ్వర్యంలో విఆర్ఓ నారాయణస్వామిరామచంద్రపురంగ్రామానికి చెందిన రైతుల పట్టాదార్ పాసుపుస్తకాలు పంపిణీచేసినట్లువారుతెలిపారు,ఈసందర్భంగవారుమాట్లాడు తురామచంద్రాపురం గ్రామంలో మొత్తం 990 మంది రైతులు ఉండగ890పుస్తకాలువచ్చాయని అందులోసుమారు 600కు పైగాపుస్తకాలను పంపిణీ చేసినట్లుతెలిపారు, ఈ కార్యక్రమంలో రైతులు వీఆర్ఏలు పాల్గొన్నారు

## మొబైల్ ఐసిసి వాహనం ద్వారా హెచ్ఐవి టెస్టులపై అవగాహన కార్యక్రమం.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. మొబైల్ ఐ సి టి సి వాహనం ద్వారా హెచ్ఐవి టెస్టులపై అవగాహన పరీక్షలు నిర్వహణ అడిషనల్ అడిషనల్ డిఎన్హెచ్వో శారదాబాయి మేడం ఆధ్వర్యంలో దిశా డిస్టిక్ ఇంటిగ్రేటెడ్ స్టేట్స్ ఫర్ హెచ్ఐవి ఎయిడ్స్ సిపిఎం అలీధర్ సార్ ఆధ్వర్యంలో మరియు ఎల్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో సిరివెళ్ల మండలం గోవిందపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా మొబైల్ ఐసిటిసి సిబ్బంది కౌన్సిలర్ పి నాగమల్లిక, ప్లాబ్ టెక్నీషియన్ బాలాజీ రావు, ఎల్డబ్ల్యూఎస్ వర్కర్ శకుంతల, శ్రీ శాంత కుమారి, పాల్గొన్నారు. మొబైల్ ఐసిటిసి సిబ్బంది ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ టిబి ఎస్టిఐ పై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. మరియు పిఎల్ హెచ్ఐవి వారికి ఏఆర్టి మందులు వైరల్ లోడ్ సి డి ఫోర్ టెస్టులు నిర్వహించడం జరిగింది.

## అర్హులైన ప్రతి పేద కుటుంబాలకు పక్కా ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేసి త్వరగా అందించాలి.

**పెండింగ్ లో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.**

**గృహ నిర్మాణ పథకాల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. అర్హులైన లబ్ధిదారులకు జిల్లాలో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి గృహ నిర్మాణాల పురోగతి పై హౌసింగ్ పి డి శ్రీహరి గోపాల్, ఎంపిడిఓ లు, మున్సిపల్ కమీనర్లు, ఈ ఈ, ఎ ఈలతో నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0, పి ఎం ఏ వై గ్రామీణ 1.0, పిఎం జన్ మన్ మరియు ఈఎంఏవై 2.0 పట్టణ, గ్రామీణ గృహ నిర్మాణ పథకాల అమలును వేగవంతం చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో గృహా నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన గృహ నిర్మాణ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యాచరణతో వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో 7363 లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించడం జరిగింది. అందులో ఇప్పటివరకు 271 ఇళ్ళ నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. వీటితోపాటు మరుగుదొడ్లు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి, మంజూరైన గృహాలను పూర్తి చేసి కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

## నంద్యాల పట్టణం లో ప్రముఖుల కుటుంబాలను పరామర్శించిన... మాజీ ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని స్థానిక రామ్నాథ్ థియేటర్ అధినేత పుల్లారెడ్డి మరణించిన విషయాన్ని నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే నంద్యాల వైఎస్ఆర్సిపి డోన్ నియోజకవర్గ పరిశీలకుడు దేశం సుధాకర్ రెడ్డి సమీప బంధువు సివిరెడ్డి కుటుంబ సభ్యులను మరియు నంద్యాల వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ తండ్రి ని కూడా ఆళ్లగడ్డకు వెళ్లి వారి నివాసంలో పరామర్శించడం జరిగింది .

ఇటువంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు...

# మాజీ సర్పంచ్ తొప్పెల చెన్నయ్య మృతికి సంతాపం. డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్



పల్లె వెలుగు –ప్యాపిలి ప్యాపిలి మండల మాజీ ఎంపీపీ శ్రీనివాసులు తండ్రి, మాజీ సర్పంచ్ తొప్పెల చెన్నయ్య స్వర్గస్తులవడం పట్ల ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. చెన్నయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి చెన్నయ్య అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.

?ఈ సందర్భంగా నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ దివంగత తొప్పెల చెన్నయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. వారి మృతితో పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు ఈ లోటును తట్టుకునే శక్తిని, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని భగవంతుని వేడుకుంటున్నాము" అని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు.

# శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోండి

మహానంది, పల్లె వెలుగు ప్రతీ మహిళ తమ ఫోన్లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుంటే ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందవచ్చని మహానంది ఎస్ఐ ఎన్.



రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని పొదుపు భవనంలో అంగన్వాడీ టీచర్లు,మహిళలకు శక్తి యాప్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, 100,112, 1098,1930,మైనర్ల డ్రైవింగ్, మహిళలు చిన్నపిల్లలపై జరిగే నేరాలు,అపరిచితుల పట్ల జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపి ఏమైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత వారి తల్లిదండ్రులదే అన్నారు.ఆపద సమయంలో ఉంటే 100, 112 నంబర్లకు ఫోన్ చేస్తే వెంటనే పోలీసులు స్పందిస్తారన్నారు. మహిళలు,చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలని,ఎవరిని నమ్మి మోసపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుళ్లు డిఎన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కూటమితోనే అభివృద్ధి సంక్షేమం



మహానంది, పల్లె వెలుగు కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం సీతారామపురం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన సంక్షేమం, అభివృద్ధి పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, కూటమితోనే అభివృద్ధి సంక్షేమం రెండేళ్ల పాలన ప్రజా విశ్వాసానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల యూనిట్ ఇన్చార్జిలు గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, భాష్యం రాముడు గౌడ్, బూత్ కన్వీనర్లు లక్ష్మిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, నంద్యాల.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని స్థానిక యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నందు గత 30 రోజుల పాటు జరిగిన "మగ్గం వర్క్ మరియు ఎంబ్రాయిడరీ వర్క్"శిక్షణా కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.

ఈ శిక్షణలో పాల్గొన్న 33 మంది మహిళలకు ఈరోజు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి ఆర్ డి ఏ పి.డి శ్రీధర్ రెడ్డి మరియు యూనియన్ బ్యాంక్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ అయ్యప్ప రెడ్డి హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ బి. అరుణ కుమారి , శిక్షణా కోర్సు కోఆర్డినేటర్ శివ నారాయణ , శిక్షణ ట్రైనర్ ఈశ్వరి , రమేష్ మరియు సంస్థ సిబ్బంది నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# బళ్ళారి చౌరస్తా బైపాస్ ప్రారంభం: ట్రాఫిక్ తిప్పలకు బైబై!

**● రూ.1.55 కోట్లతో నూతన రహదారి నిర్మాణం ● ప్రారంభించిన రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్ ● ప్రయాణ సమయం ఆదా, వాహనదారులకు తీవ్ర ఊరట**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన బళ్ళారి చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి శాశ్వత మార్గం సుగమమైంది. రూ. 1.55 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన బైపాస్ రహదారిని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీ.జీ. భరత్ బుధవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఏపీఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ (ఐపీఎస్) తదితరులు పాల్గొన్నారు.

నగరంలో దశలవారీగా రహదారుల విస్తరణ

రహదారి ప్రారంభం అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పెరిగిన వాహన రద్దీకి అనుగుణంగా నగరంలో ప్రత్యామ్నాయ మార్గాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ వైపు నుంచి వచ్చే వాహనాలు బస్టాండ్ వైపు వెళ్లేందుకు బళ్ళారి చౌరస్తాలోని ఆంజనేయస్వామి ఆలయం వెనుక భాగంలో ఈ ప్రత్యామ్నాయ రహదారిని ఏర్పాటు చేశామన్నారు.

పూర్తయిన పనులు: బుధవారపేట మెడికల్ కాలేజీ వద్ద మలుపు విస్తరణ విజయవంతంగా పూర్తయింది.

భవిష్యత్ ప్రణాళిక: త్వరలోనే కిడ్స్ వరల్డ్ నుంచి కల్లూరు దర్వాజా వరకు రహదారి విస్తరణ పనులను చేపడతామని మంత్రి వెల్లడించారు.

నిధులు మరియు నిర్మాణ వివరాలు

పోలీసు శాఖ, ఏపీఎస్పీ బెటాలియన్ అధికారుల సమన్వయంతో వేగంగా అనుమతులు తెచ్చుకుని, పూర్తి నాణ్యతా ప్రమాణాలతో ఈ పనులను పూర్తి చేసినట్లు కమిషనర్ చల్లా ఓబులేసు వివరించారు.

పనుల వ్యయం: రహదారి, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ. 85 లక్షలు వెచ్చించారు.

ఆస్తుల పునరావాసం: గోశాల, కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం సాధారణ నిధుల నుంచి రూ. 69.50 లక్షలు కేటాయించారు.

బాధితులకు ఊరట: రహదారి నిర్మాణంలో తొలగించిన రెండు దుకాణాలను మరోచోట పునర్నిర్మించి ఇచ్చినట్లు కమిషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ బెటాలియన్ డీఎస్పీ మహబూబ్ బాషా, ఎస్ఈ రమణమూర్తి, ఏసీపీ సిరిగిరి షబ్బం శాస్త్రి, మున్సిపల్ ఇంజనీర్లు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ఏఈ షాషవలి తదితర అధికారులు పాల్గొన్నారు.

# పవిత్ర ఉమ్రా యాత్రను విజయవంతంగా ముగించుకొని భగవంతుని ఆశీస్సులు పొందాలి.. ఎం. ఇలియాస్, హాఫీజ్ అంజాద్ భాష సిద్ధికి .





పల్లె వెలుగు నంద్యాల రూరల్. ముస్లింలు పవిత్రంగా భావించే ఉమ్రా యాత్రను విజయవంతంగా ముగించుకొని భగవంతుని ఆశీస్సులు పొందాలని కేసీ కెనాల్ నీటి సంఘం చైర్మన్ ఎం. ఇలియాస్, నంద్యాల జిల్లా ఇమామ్ సంఘం జిల్లా అధ్యక్షుడు, జమే అతుల్ ఉలమా నంద్యాల జిల్లా అధ్యక్షుడు హాఫీజ్ అంజాద్ భాష సిద్ధికి తెలిపారు. నంద్యాల జిల్లా చాబోలు గ్రామంలోని జామియా మసీద్ ఆవరణలో ఉమ్రా యాత్రకు వెళుతున్న ముస్లిం సోదరులకు విందును ఏర్పాటు చేశారు. యాత్రకు వెళ్లే ప్రతి ఒక్కరిని కేసి కెనాల్ నీటి సంఘం అధ్యక్షుడు ఎం. ఇలియాస్, జమే అతుల్ ఉలమా నంద్యాల జిల్లా అధ్యక్షుడు హాఫీజ్ అంజాద్ భాష సిద్ధికి, మౌలానా ఇబ్రాహీం, అబ్దుల్లా అమీర్ షాహెబ్, ముఫ్తి అజ్మతుల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ ఉమ్రా యాత్ర ఎంతో పవిత్రమైందని భగవంతుని చేరుకునేందుకు ఇదొక మార్గమని సూచించారు. ఉమ్రా యాత్రను పవిత్రంగా పూర్తి చేసుకొని తిరిగి రావాలని భగవంతుని కోరారు. అనంతరం హాఫీజ్ అంజాద్ భాషా సిద్దికి మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చొరవుతో ముస్లింలకు పవిత్రమైన హజ్, ఉమ్రా యాత్రలు విజయవంతంగా సాగుతున్నాయని గుర్తు చేశారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకు ప్రభుత్వ చొరవతో ఒక్కొక్కరికి లక్ష రూపాయలు అందిస్తూ యాత్ర విజయవంతానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని గుర్తు చేశారు. హజ్ యాత్ర వెళ్లే ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన రవాణా సౌకర్యాన్ని విజయవాడ నుండి కల్పిస్తున్నారని అలాగే యాత్ర ముగించుకొని వచ్చిన ముస్లిం సోదరులను గౌరవించే సాంప్రదాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రమంత్రి ఎన్ఎండి ఫరూక్ చేపట్టారని గుర్తు చేశారు. అనంతరం ఉమ్రా యాత్రకు వెళు తున్న ముస్లిం సోదరుల కోసం, రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కుటుంబ సభ్యులకు కోసం జమే అతుల్ ఉలమా నంద్యాల జిల్లా అధ్యక్షులు హాఫీజ్ అంజాద్ భాష సిద్ధికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మక్కా ముకర్రమా, మదీనా మునవ్వరాలో మన దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల గ్రామ ప్రజల శాంతి, అభివృద్ధి, ఐక్యత కోసం ప్రత్యేక దువా నిర్వహించారు.

---

# కడివెళ్లలో ఘనంగా మొహరం "జల్తార్" వేడుకలు,

**వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్. మురహరి రెడ్డి ,,,,,,**





ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 5 కడివెళ్ల మత సామరస్యం, సోదరభావానికి ప్రతీకగా నిలిచే మొహరం పండుగ అనంతరం కడివెళ్ల గ్రామంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించే "జల్తార్" వేడుకలు ఈ ఏడాది అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్. మురహరి రెడ్డి కి గ్రామ ప్రజలు, యువత, పార్టీ నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మురహరి రెడ్డి గ్రామంలోని పెద్దయ్య తాత దర్గాను సందర్శించి ప్రత్యేక ఫతేహాలు నిర్వహించి ప్రార్థనలు చేశారు రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుభిక్షం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మతాలు వేరైనా మనందరినీ కలిపేది మానవత్వం. పరస్పర గౌరవం, ప్రేమ, సోదరభావం ఉన్నప్పుడే సమాజం శాంతియుతంగా, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది. మత సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజల ఐక్యతే మన సమాజానికి నిజమైన బలం."అని పేర్కొన్నారు. జల్తార్ వేడుకలకు భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని మత సామరస్యాన్ని చాటిచెప్పారు. అన్ని వర్గాల ప్రజలు కలిసి నిర్వహించిన ఈ వేడుకలు కడివెళ్ల గ్రామ సాంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ముస్లిం మత పెద్దలు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు, మహిళలు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# భూ రీ సర్వే కు సహకరించాలి.



రుద్రవరం. పల్లె వెలుగు : భూ రీసర్వే కు రైతులు సహకరించాలని తహసిల్దార్ నాగవీణ కోరారు. బుధవారం మండల కేంద్రమైన రుద్రవరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రీ-సర్వే ప్రాజెక్టు'పై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభను నిర్వహించారు. ఈ సభలో ఆమె మాట్లాడుతూ, పాత కాలపు ఇనుప గొలుసుల (చైన్) విధానానికి స్వస్తి పలికి ఆధునిక డ్రోన్ మరియు శాటిలైట్ టెక్నాలజీతో కచ్చితమైన భూమి కొలతలు చేస్తున్నామని వ్యవసాయదారులకు వివరించారు. సర్వే జరిగే సమయంలో రైతులు లేదా వారి ప్రతినిధులు తప్పనిసరిగా తమ పొలం వద్ద ఉండి అధికారులకు హద్దులను కచ్చితంగా చూపించాలని, లేనిపక్షంలో పొరపాట్లు జరిగి భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని సూచించారు. భూ రికార్డుల భద్రత కోసం కొత్తగా 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని తీసుకువస్తున్నామని, దీని ద్వారా రైతుల ప్రమేయం లేదా ఓటీపీ లేకుండా రికార్డులను ఎవరూ మార్చలేరని, తద్వారా భూములకు పూర్తి రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే, క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రైతులకు అందించే ల్యాండ్ పార్శిల్ మ్యాప్ (ఎల్పీఎమ్)లో ఎకరాకు 5 సెంట్ల కంటే ఎక్కువ వ్యత్యాసం ఉంటే రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేయవచ్చని, వాటిని తాము పరిష్కరిస్తామని పేర్కొన్నారు. దశాబ్దాల నాటి భూ వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం సదుద్దేశంతో ఈ సర్వేను చేపట్టినందున, రైతులందరూ సర్వేయర్లు, వీఆర్వోలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ సంజీవరెడ్డి, నాయకులు ఎల్వి రంగనాయకులు అధికారులు రైతులు పాల్గొన్నారు.

# గ్రామం నుంచి జిల్లా వరకు సమగ్ర ఆర్థిక ప్రణాళికతో వేగవంతమైన అభివృద్ధి సాధ్యం.




- శాస్త్రీయ మైక్రో ప్లానింగ్‌తో అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలి.
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు శాస్త్రీయమైన సూక్ష్మ ప్రణాళిక (మైక్రో ప్లానింగ్) ఆధారంగా సమగ్ర ఆర్థిక నివేదికలను రూపొందించి, అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేసినప్పుడే జిల్లా అభివృద్ధి వేగవంతమవుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (హెచ్ఆర్డీ)లో జిల్లా అధికారుల కోసం నిర్వహించిన సామర్థ్య వృద్ధి శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక గణాంక శాఖ ( డైరెక్టరేట్ మరియు ఎకనామిక్స్ మరియు స్టాటిస్టిక్స్ ) డైరెక్టర్ బి. గోపాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో సీపీఓ ప్రకాశ్, సెంట్రల్ యూనివర్సిటీ ఆర్థికశాస్త్ర విభాగం ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, శిక్షణాధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం, సహజ వనరులు, ఉపాధి అవకాశాలు, ఆర్థిక సూచీలు, ఆదాయ వనరులు, అభివృద్ధి అవకాశాలు, సవాళ్లపై ప్రతి శాఖకు సమగ్ర అవగాహన ఉండాలని సూచించారు. శాస్త్రీయ ప్రణాళికతో ముందుకు సాగితే జిల్లా అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఫీడ్‌బ్యాక్ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రస్తుత పరిస్థితి, అందుబాటులో ఉన్న వనరులు, అభివృద్ధి అవకాశాలు, సమస్యలు, సవాళ్లపై సమగ్రంగా అభిప్రాయాలు వ్యక్తం చేశారని తెలిపారు. ఆ సూచనలను పరిగణనలోకి తీసుకొని ఈ సామర్థ్య వృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించినట్లు వెల్లడించారు.
ఈ శిక్షణలో రాష్ట్ర స్థాయి నిపుణుల బృందం గ్రామ, మండల, జిల్లా స్థాయి ఆర్థిక నివేదికల రూపకల్పన, స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) అంచనా విధానం, వివిధ రంగాల ఆర్థిక విశ్లేషణ, అభివృద్ధి సూచీల రూపకల్పన వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న అధికారులు ఎటువంటి సంకోచం లేకుండా సందేహాలను నివృత్తి చేసుకొని, తమ శాఖల ప్రణాళికలను మరింత సమర్థవంతంగా రూపొందించుకోవాలని సూచించారు. సమష్టి కృషి, శాఖల సమన్వయంతో పనిచేస్తే జిల్లా అభివృద్ధిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.
అనంతరం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక గణాంక శాఖ డైరెక్టర్ బి. గోపాల్ మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమగ్ర ఆర్థిక ప్రణాళికలను రూపొందించి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడమే ఈ సామర్థ్య వృద్ధి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం, సహజ వనరులు, ఉపాధి అవకాశాలు, ఆదాయ వనరులు, ఆర్థిక సూచీలు, అభివృద్ధి సవాళ్లపై శాఖల వారీగా సమగ్ర అవగాహన పెంపొందించుకొని సూక్ష్మ స్థాయి ప్రణాళికలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. విజన్ -2047 లక్ష్యాలను సాధించాలంటే ప్రతి సమస్య సుమారు పదవి శాతం వృద్ధి నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. లక్ష్యాన్నికి అనుగుణంగా సమర్థవంతమైన ప్రణాళిక, సమన్వయం క్షేత్రస్థాయి అమలతో వృద్ధి సాధించవచ్చు అన్నారు. ప్రతి అధికారి శిక్షణలో చురుకుగా పాల్గొని సందేహాలను నిర్మొహమాటంగా నివృత్తి చేసుకోవాలని, చిన్న సూచనలు సైతం అభివృద్ధి ప్రణాళికల్లో గణనీయమైన మార్పులకు దోహదపడతాయని పేర్కొన్నారు. సమష్టి కృషితో జిల్లాను సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ఇటువంటి సామర్థ్య వృద్ధి కార్యక్రమాలు కీలకంగా నిలుస్తాయని అన్నారు.
అనంతరం నిపుణుల బృందం 'స్వర్ణాంధ్ర విజన్', జిల్లా అభివృద్ధి లక్ష్యాలు, స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) భావన, ఆర్థికాభివృద్ధి సూచీలు, జిల్లా స్థాయిలో జీడీపీ అంచనా విధానం, రంగాల వారీ ఆర్థిక వృద్ధి విశ్లేషణ, మైక్రో ప్లానింగ్ విధానంపై అధికారులకు దశల వారీగా శిక్షణ నిచ్చారు.

# స్మార్ట్ సిటీగా కర్నూలు అభివృద్ధి: రాష్ట్ర మంత్రి టీజీ భరత్

- నగరంలో ఘనంగా మంత్రి బర్త్‌డే వేడుకలు
- ట్రాఫిక్ కష్టాలకు చెక్.. రూ.1.5 కోట్లతో నిర్మించిన ఎస్.ఏ.పీ క్యాంప్ రోడ్డు ప్రారంభం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కర్నూలు నగర రూపురేఖలు మార్చి, స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. కర్నూలు నగరంలో మంత్రి టీజీ భరత్ పుట్టినరోజు వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవాదాయశాఖ గోశాలలో కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి, అనంతరం పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నార టాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం: బళ్ళారి చౌరస్తా వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు రూ. 1.5 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఎస్.ఏ.పీ క్యాంప్ రోడ్డును మంత్రి ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలను ఈ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వైపు మళ్ళించడం ద్వారా ట్రాఫిక్ కష్టాలు తీరతాయని పేర్కొన్నారు. నగరంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు.
నగర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు:
మంత్రి పుట్టినరోజు సందర్భంగా కర్నూలు నగరంలో పలు సంక్షేమ, సేవా కార్యక్రమాలు వేడుకగా సాగాయి:
రక్తదాన శిబిరాలు ౦ చీరల పంపిణీ: బుధవారపేటలో స్థానిక నాయకుడు అబ్బాస్ ఆధ్వర్యంలో, అలాగే సిటీ స్క్వేర్ మాల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలను మంత్రి ప్రారంభించారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అన్నదానం ౦ రోగులకు పండ్ల పంపిణీ: ప్రభుత్వ ఆస్పత్రి వద్ద షేర్ షా సూరి చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కంటి ఆస్పత్రిలోని ఇన్-పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.
హరితహారం: జీజీహెచ్ (++౧) ప్రాంగణంలో గత రెండేళ్ల అభివృద్ధిని గుర్తుచేసుకుంటూ మంత్రి మొక్కలు నాటారు.
ఆధార్ సేవా కేంద్రం: చల్లా కంపౌండ్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రజల వినియోగం కోసం అందుబాటులోకి తెచ్చారు.
మంత్రి కార్యాలయంలో కేక్ కట్ చేసి అభిమానులు, కూటమి నాయకుల సమక్షంలో వేడుకలు జరుపుకున్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డితో పాటు పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంత్రి టీజీ భరత్‌కు నేరుగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# కర్నూలు జీజీహెచ్‌లో చిన్నారి వదిలివేత: తలిదండ్రుల కోసం పోలీసుల గాలింపు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (++౧)లో ఒక తల్లి తన ఐదేళ్ల చిన్నారిని వదిలేసి వెళ్లిపోయిన సంఘటన కలకలం రేపింది.




పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 4వ తేదీన (మంగళవారం) ఒక మహిళ తన చిన్నారితో కలిసి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. చిన్నారిని అక్కడే వదిలేసి ఆమె తిరిగి రాలేదు. పాప ఏడుస్తుండటం గమనించిన ఉమాదేవి అనే మహిళ (చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చినవారు) ఆ పాపను దగ్గరకు తీసుకుంది. ఆసుపత్రి ఆవరణలో తలిదండ్రుల కోసం ఎంత విచారించినా ఆచూకీ లభించకపోవడంతో, ఆమె ఆ చిన్నారిని తన ఇంటికి తీసుకెళ్లింది.బుధవారం ఉదయం ఉమాదేవి ఆ పాపను కర్నూలు ×××-టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. పోలీసులు చిన్నారిని విచారించగా తన పేరు స్వీటి (5) అని, తల్లి పేరు చంద్రకళ, తండ్రి పేరు బాషా అని, తాము కర్నూలు టౌన్‌లో నివాసముంటున్నట్లు తెలిపింది.ప్రస్తుతం ఆ చిన్నారిని సి-క్యాంప్‌లోని జిల్లా శిశు సంక్షేమ శాఖ (జఔజ) అధికారులకు సురక్షితంగా అప్పగించారు. ఈ పాపకు సంబంధించిన తలిదండ్రులు లేదా బంధువుల సమాచారం తెలిసినవారు వెంటనే కర్నూలు 3-టౌన్ సీఐ: 9121101061 లేదా ల్యాండ్‌లైన్: 08518-277187 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



మహానంది, పల్లె వెలుగు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మణరావు పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో ఐటీసీ-సిఎస్ఆర్ ఇనిషియేటివ్ 'వావ్', అకాడమీ ఆఫ్ గాంధియన్ స్టడీస్ సంయుక్త భాగస్వామ్యంతో అంతర్ పాఠశాలల రీసైక్లింగ్ ఛాంపియన్‌షిప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ ఇళ్లు, పరిసరాల నుంచి పాత పనికిరాని పుస్తకాలు, వార్తాపత్రికలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, సీసాలు, టెట్రా ప్యాక్ ల వంటి టన్నుకు పైగా పొడి వ్యర్థాలను సేకరించి పాఠశాలకు తీసుకువచ్చారు. ప్రిన్సిపాల్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. మన భూగోళాన్ని పచ్చగా, స్వచ్ఛంగా ఉంచేందుకు విద్యార్థులలో చిన్నతనం నుంచే పర్యావరణ స్పృహ పెంపొందించాలనే ఉన్నత లక్ష్యంతో మోడల్ స్కూల్ యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని ఒక సామాజిక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నారు. విద్యార్థులు అందించిన వ్యర్థాలకు నూతన నోట్‌బుక్స్, పెన్నులు, స్టేషనరీ సామగ్రిని అందజేశారన్నారు. 5 కేజీల కంటే ఎక్కువ వ్యర్థాలను అందించిన విద్యార్థులకు 'రీసైక్లింగ్ సర్టిఫికేట్' లతో పాటు 'రీసైక్లింగ్ ఛాంపియన్' పురస్కారాలను ప్రధానం చేసి వారిని అభినందించి ప్రోత్సహించారని తెలిపారు. విద్యార్థులను 'ప్లానెట్ సేవియర్స్' గా తీర్చిదిద్దడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరమణ, మోనిక విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు అర్హులైన కుటుంబాలకు ఈ గృహాలు అందేలా చేయడం మనందరి బాధ్యత

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగష్టు 5 పల్లె వెలుగు





ఇల్లు లేని నిరుపేదలకు ఇంకా నివాసం కోసం ఎదురుచూస్తున్నారు కుటుంబాలకు ఈ గృహాలు అందేలా చేయడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.
ఆళ్లగడ్డ పట్టణ సమీపంలోని టిడ్కో హౌసెస్‌ను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బుధవారం సందర్శించి "మన భూమా -- మన ధీమా" కార్యక్రమంతో పాటు "ఇంటింటికి తెలుగు దేశం" కార్యక్రమాన్ని చేపట్టారు ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ
ఈ ప్రాంతానికి ఎన్నిసార్లు వచ్చినా ప్రజలు ప్రధానంగా మెయింటెనెన్స్ సమస్యలు, డ్రైనేజీ, రోడ్లు, అప్రోచ్ రోడ్లు, తాగునీటి సౌకర్యాల గురించి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ గృహాల్లో నాణ్యత లోపాల కారణంగా పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు. వాస్తవానికి టిడ్కో హౌసెస్‌ను గతంలో చంద్రబాబు నాయుడు పట్టణాల్లో స్థలం లేని నిరుపేదలకు సొంత నివాసం కల్పించాలనే లక్ష్యంతో నిర్మించారు. అయితే గత ప్రభుత్వంలో అర్హత లేని వారికి ఇళ్లు కేటాయించడం, కొందరు ఇళ్లను అద్దెకు ఇవ్వడం, మరికొందరు రెండు మూడు ఇళ్లు కలిగి ఉండటం వంటి అక్రమాలు జరిగినట్లు ప్రజలు ఫిర్యాదు చేశారు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు
ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పూర్తిగా నమోదు చేసి జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్తాము. డ్రైనేజీ, రోడ్లు, అప్రోచ్ రోడ్లు వంటి సమస్యలను అత్యవసరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాముఎమ్మెల్యే అన్నారు
మధ్యలో నిలిచిపోయిన వాటర్ ట్యాంక్ పనులపై కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించాలని తెలిపారు..
టిడ్కో హౌసెస్ నిర్వహణ బాధ్యత మున్సిపాలిటీదా లేదా టిడ్కో సంస్థదా అనే అంశంపై ఉన్న సందిగ్ధతను కూడా సంబంధిత మంత్రితో చర్చించి స్పష్టత తీసుకుని, శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడతాము ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతెలిపారు..
మహిళల భద్రత విషయంలో కూడా ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. బయట ప్రాంతాల నుంచి వచ్చిన కొందరి అసాంఘిక కార్యకలాపాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇప్పటికే ఉన్న సీసీ కెమెరాలకు అదనంగా అవసరమైన ప్రాంతాల్లో కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిషనర్‌తో మాట్లాడతాము. నిధుల సమస్య ఉంటే మా వంతుగా సహకరించి కెమెరాల ఏర్పాటు చేస్తాము.
అదే విధంగా టిడ్కో ఇళ్లను షాపులుగా లేదా ఇతర వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్న వారికి ఇప్పటికే అధికారులు నోటీసులు జారీ చేశారు. అలాగే ఇతర ప్రాంతాల్లో సొంత ఇళ్లు ఉన్నవారు కూడా టిడ్కో ఇళ్లను ఆక్రమించి ఉంటే స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను తెలిపారు.లేదంటే అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఎందుకంటే నిజంగా ఇల్లు లేని నిరుపేదలకు, ఇంకా నివాసం కోసం ఎదురుచూస్తున్న అర్హులైన కుటుంబాలకు ఈ గృహాలు అందేలా చేయడం మనందరి బాధ్యత. అందువల్ల రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించి అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ సీఐ నాగరాజారావు ,మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష నాగాంజనేయులు శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి, ఇతర శాఖల అధికారులు టిడిపి నాయకులు భూమా అభిమానులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు

చాగలమర్రి ఆగస్టు 5 పల్లె వెలుగు మండల కేంద్రమైన చాగలమర్రిలోని శెట్టివీడు గ్రామంలో బుధవారం తల్లిపాల వారోత్సవం పై సంబంధిత వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. తల్లిపాలు శిశువుకు వ్యాధి నిరోధక శక్తి అని , పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రుపాలు పట్టాలన్నారు. మాత శిశు రక్షణకు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటేష్, వాణి, ఆశ వర్కర్ రేష్మ, అంగన్వాడి టీచర్ జాన్ బేబీ, సంతోషమ్మ, అంగన్వాడి సహాయకురాలు ఒలమ్మ, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదుల రక్షణ బిల్లుకు గ్రీన్ సిగ్నల్.

**ముసాయిదాకు మంత్రి ఆదేశం.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల రక్షణ బిల్లు–2026 ముసాయిదా రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ముసాయిదాను త్వరగా సిద్ధం చేయాలని న్యాయశాఖ కార్యదర్శికి న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఆదేశించినట్లు బుధవారం తెలిపారు. ముసాయిదా సిద్ధమైన తర్వాత అడ్వకేట్ జనరల్, ఆర్థిక శాఖ అభిప్రాయాలు తీసుకుని మంత్రి మండలి ఆమోదానికి పంపనున్నట్లు పేర్కొన్నారు. న్యాయవాదుల రక్షణ, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. అలాగే మరణించిన 1,173 మంది న్యాయవాదుల కుటుంబాలకు రూ.46.92 కోట్ల ఆర్థిక సాయం ఇప్పటికే విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

# మృతిచెందిన కుటుంబానికి అండగా నిలిచిన టీడీపీ నాయకుడు శంకర్ రెడ్డి

కొలిమిగుండ్ల (ఆగస్టు 5 పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :- కొలిమిగుండ్ల



మండలంలోని బెలుం సింగవరం గ్రామంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన మోటార్ పనిచేయకపోవడంతో దానిని పరిశీలించేందుకు మెకానిక్ చింతమాను కంబయ్య వెళ్లారు. స్టార్టర్‌ను పరిశీలిస్తున్న సమయంలో,ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు.ఈ విషాద ఘటన తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ నాయకుడు శంకర్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, తన సొంత నిధుల నుంచి రూ.15,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే ప్రజాసేవా స్ఫూర్తితో పార్టీ నాయకులు ప్రజలకు అండగా నిలుస్తున్నారని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తక్షణ సహాయం అందించే నాయకత్వం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోందని పలువురు కొనియాడారు.

## రుద్రవరం లో క్రొత్త వీధి దీపాలు ఏర్పాటు.



రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం పంచాయతీ లోని ఎస్సీ కాలనీ, చంద్రుని పేట తో పాటు ఇతర కాలనీలలో క్రొత్త వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి వడ్డే రామకృష్ణుడు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తానే స్వయంగా వెళ్ళి తన పర్యవేక్షణ లో కొత్త విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొన్ని కాలనీలలో వీధి దీపాలు వెలగడం లేదని ప్రజలు తన దృష్టికి తీసుకురావడంతో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు కూడా ఆయా కాలనీలలో ఇంటి పన్నులు ,కుళాయి పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధి కి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

# తల్లిపాలు అమృతంతో సమానం....



రుద్రవరం. పల్లె వెలుగు : తల్లి బిడ్డకు పట్టేపాలు అమృతంతో సమానమని అంగనవాడి కార్యకర్త సునీత తెలిపారు. బుధవారం మండలంలోని నర్సాపురం గ్రామం లో ఉన్న అంగనవాడి1 వ సెంటర్లో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా తల్లులకు పాల ప్రాముఖ్యత గురించి పుట్టిన గంటలో తల్లిపాలు ఇవ్వాలని 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు .ఉద్యోగం చేసే మహిళలు తల్లిపాలను గాజు గ్లాసులలో పిండి ఫ్రిజ్లో పెట్టుకొని బిడ్డకు పాలు ఇవ్వాలి అంతేకానీ ఉద్యోగం చేస్తున్నామని పాలు ఇవ్వకుండా ఉండకూడదు అన్నారు. తల్లి పాలు ఇవ్వడం ద్వారా బిడ్డకు వ్యాధి నిరోధిక శక్తి పెరుగుతుంది తద్వారా వ్యాధులనుండి ఎదుర్కొనే శక్తి ఉంటుందన్నారు .తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా సహాయపడుతుందన్నారు 7 నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ హారము ద్రవపదార్థాలతో కూడిన అనుబంధ ఆహారం ఇవ్వాలని చక్కర పప్పు ఆయిల్ ఎక్కువ వాడకూడదన్నారు. అతి తక్కువ మోతాదులు ఉపయోగించి బిడ్డకు అనుబంధం ఆహారం ఇవ్వాలి తద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాశాఖ కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లలో పనితీరు మెరుగుపర్చాలి.

**లీప్ యాప్‌లో సకాలంలో వివరాలు నమోదు చేసి జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. విద్యాశాఖ కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల (కేపీఐలు)లో జిల్లా పనితీరును మెరుగుపర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కేపీఐల అమలు, లీప్ యాప్‌లో డేటా నమోదు, పాఠశాలల పనితీరుపై సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు కేటాయించిన 38 కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను నిర్దేశిత గడువులోగా తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి నెల 1వ తేదీ నుంచి 5వ తేదీ లోపు కేపీఐల నమోదును పూర్తి చేయాలని సూచించారు. వీటిలో డైలీ, వీక్లీ, మంత్లీ, క్వార్టర్లీ, హాఫ్ ఇయర్లీ, యాన్యువల్ విభాగాలకు సంబంధించిన సూచీలను నిర్దేశిత గడువులోగా తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. వారపు సూచీలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు 95 శాతానికి పైగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులందరూ లీప్ యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం వినియోగం, పేరెంట్ ఫీడ్‌బ్యాక్, పబ్లిక్ పర్సెప్షన్ మెరుగుపడేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

విద్యార్థుల నమోదు, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల హాజరు, లీప్ యాప్ డౌన్‌లోడ్, మధ్యాహ్న భోజన పథకం, పాఠశాలల తనిఖీలు, డ్రాపౌట్‌ల తగ్గింపు, అవుట్ ఆఫ్ స్కూల్ పిల్లల గుర్తింపు, ఎఫ్ఎల్ఎన్ అమలు, అపార్ ఐడీ నమోదు, విద్యార్థి కిట్ల పంపిణీ, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు కేపీఐలపై పూర్తి అవగాహనతో పనిచేస్తూ లీప్ యాప్‌లో ఖచ్చితమైన సమాచారాన్ని సకాలంలో నమోదు చేయాలని, సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి జిల్లాను అన్ని సూచీల్లో మెరుగైన స్థానంలో నిలిపేందుకు కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనితీరు మెరుగుపడని పక్షంలో బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఎన్‌రోల్‌మెంట్‌లో వెనుకబడిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి పి. జనార్దన్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వల్ప కాలిక పంటలను సాగు చేసుకోవాలి.




రుద్రవరం. పల్లె వెలుగు :రైతులు ప్రస్తుత తరుణంలో స్వల్ప కాలిక పంటలను సాగు చేసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు. బుధవారం రుద్రవరం మండలంలోని కోటకొండ గ్రామం లో ఎల్ నినో ప్రభావం పై పంటల స్థితిగతుల మీద వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తల బృందం, జిల్లా వనరుల కేంద్రం నంద్యాల వారిచే రుద్రవరం మండల వ్యవసాయ అధికారి జి సుమతి ఆధ్వర్యంలో ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ కాలేజ్ మహానంది అసోసియేట్ డీన్ శ్యామ్ రాజు నాయక్ వారి స్టూడెంట్స్ తో కలిసి కోటకొండ గ్రామం లో ఎల్ నినో పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వెంకట రమణమ్మ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన సకాలంలో వర్షాలు కురవక రైతులు ఇబ్బంది పడుతున్నారని దీనికి ప్రత్యామ్నాయంగా రైతులు తక్కువ కాలపరిమితి గల పంటలపై దృష్టి సారించాలని అడపదడపా పడుతున్న వర్షాల వలన మొక్కజొన్న ,మినుము, పెసర ,సజ్జ తదితర స్వల్పకాలిక పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య మాట్లాడుతూ మొక్కజొన్న, వరి పంటలలో రసాయనక ఎరువులు మోతాదు వ్యవసాయ అధికారులు సూచనల ప్రకారం ఎరువులు మోతాదు వాడాలని తెలిపారు ,ఎల్ నినో పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ వెంకటరమణ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ పవన్ కుమార్ రెడ్డి ,అసిస్టెంట్ ప్రొఫెసర్ అలేఖ్య విస్తరణ అధికారి రాజు, విలేజ్ అగ్రిఎస్ అసిస్టెంట్ ఉమాదేవి, గ్రామ నాయకులు జంగిటి రాజు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అవకతవకలపై

## రేపు నుండి జరుగబోయే రిలే నిరాహారదీక్షలకు సిద్ధం కండి

- **మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి**
- **గురువారం నాడు ఉయ్యాలవాడలో రిలే నిరాహార దీక్షలు**
- **మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి**





ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు5 పల్లె వెలుగు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాల్లో చేసిన అక్రమాలకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి అధ్యక్షతన గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆరు మండలాల వైసిపి నాయకులు కార్యకర్తల సమావేశంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి తో కలిసి మాజీ ఎమ్మెల్యే గంగుల బీజేంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి వైకాపా రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఇప్పటివరకు కూడా ప్రజలను మోసం చేస్తూనే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మరి ముఖ్యంగా యువతకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ఏమైందని డిఎస్సి రాసిన యువకులు చేసిన మోసాన్ని తట్టుకోలేక తిరగబడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని యువతకి ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ

ముందుగా ఉయ్యాలవాడ మండలంలో మొదలుకానున్న డీఎస్సీ అవకతవకలపై రిలే నిరాహార దీక్షకు వైసిపి కార్యకర్తలు వైసీపీ నాయకులు సిద్ధం కావాలని తెలిపారు. సిరివెళ్ల, చాగలమర్రి రుద్రవరం, ఆళ్లగడ్డ,ఈ నాలుగు రోజుల్లో అత్యంత కీలకంగా మారనుందని ఆయన స్పష్టం చేశారు. చివర రోజు ఆళ్లగడ్డ పట్టణంలో వైకాపా నాయకులు కార్యకర్తలు తో నిరసన భారీ ర్యాలీ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్యంత కీలకమైన యువకులు అధిక సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్షను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే గంగుల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ,వీరభద్రుడు అమర్నాథ్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, సిరివెళ్ల సలాం, కుమార్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, ఆళ్లగడ్డ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి శంకర్ రెడ్డి యాదవాడ నరసింహారెడ్డి, మాదం చెన్నయ్య,ఆరు మండలాల వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దళిత వాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి.

**కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, ఆధ్వర్యంలో ఆదోని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా**

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండలంలోని బసరకోడు ఆరేకల్లు, నారాయణపురం, డాణాపురం, పెద్ద తుంబలం సంతేకుడ్లూరు గ్రామాలలో దళిత కాలనీలలో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని, హానవాళ్, చిన్న హరివాణం పెద్ద హరివాణం, చాగి తదితర గ్రామాలలో కమ్యూనిటీ హాల్స్ మరియు సిసి రోడ్లు డ్రైనేజీలు వీధిలైట్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి తిక్కప్ప మాట్లాడుతూ ఆదోని మండలంలోని దళిత కాలనీలో కనీసం త్రాగడానికి కూడా ప్రభుత్వం నీరు అందించడం లేదని, త్రాగునీటి సరఫరా లో కూడా వివక్ష తగదని విమర్శించారు. డాణపురం, మరియు సంతేకుడ్లురు, నారాయణపురం గ్రామాలలో కేవలం దళిత కాలనీలకు మాత్రమే నీళ్లు అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే చనిపోయిన తర్వాత పూడ్చుకోవడానికి స్మశానాలు కూడా ఇబ్బందికరంగా ఉన్నాయని, స్మశానాల్లో కనీసం మట్టి అయిన తర్వాత కడుక్కోవడానికి కూడా నీళ్లు దొరకడం లేదన్నారు.అలాగే చాలా గ్రామాల్లో సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు సక్రమంగా లేక ఆ కాలనీలకు తిరగడానికి ప్రజలకు చాలా ఇబ్బంది కరంగా ఉందని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా నిధులు మంజూరు చేసి వెంటనే సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లిఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వీరారెడ్డి, అధ్యక్షులు రామాంజనేయులు, రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, కెవిపిఎస్ మండల అధ్యక్షులు మునిస్వామి, ఉపాధ్యక్షులు పరమేష్, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు చిరంజీవి, డప్పు కళాకారుల సంఘం నాయకులు రామాంజనేయులు, కెవిపిఎస్ నాయకులు అంజి, నాగరాజు, దర్గయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శంకరప్ప, రామప్ప, శ్రీనివాసులు, కే అంజనేయ, రైతు సంఘం నాయకులు తిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో బాలురుల ఆచూకీ: ఎస్పీ

**112 ఫిర్యాదుతో వేగంగా స్పందించిన పోలీసు బృందాలు.**







మహానంది, పల్లె వెలుగు:- సాంకేతిక పరిజ్ఞానంతోనే తప్పిపోయిన బాలురుల ఆచూకీ సాధ్యమైందని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పేర్కొన్నారు. బుధవారం మహానంది పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటుచేసిన ఆర్టిజిఎస్ సీసీ టీవీ 360 కెమెరాల కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో మహానంది మండలం అబ్బీపురానికి చెందిన ఇద్దరు బాలురులను గంటన్నర లోపు గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్ప చెప్పడం జరిగిందన్నారు. మంగళవారం రాత్రి 9.53 గంటలకు112 నెంబర్ కు పిల్లల తల్లిదండ్రులు ఫోన్ చేశారన్నారు. అబ్బిపురానికి చెందిన గోగుల జగదీష్(12) జడ్పీహెచ్ స్కూల్లో ఏడో తరగతి చదువుతున్నాడు. పల్లపు సుధీర్ (10) ఆరవ తరగతి చదువుతున్నాడు. వీరిద్దరూ సాయంత్రం 6 గంటల నుండి కనబడడం లేదని ఫిర్యాదు రావడం జరిగిందన్నారు. ఎస్పీ, ఏ ఎస్పి ఆదేశాల మేరకు నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసులు, మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి, బండిఆత్మకూరు, గోస్పాడు ఎస్సైలు వారి సిబ్బందిచే నాలుగు బృందాలుగా విడిపోయి నంద్యాలలోని శ్రీనివాస్ సెంటర్ ఆర్టిసి బస్టాండ్, రైల్వే స్టేషన్లలో తప్పిపోయిన పిల్లల కోసం వెతకడం ప్రారంభించారన్నారు. పిల్లల ఇద్దరి ఫోటోలను సీసీటీవీ 360 యాప్ నందు అప్లోడ్ చేసి పరిశీలించగా,నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ నందు ఉన్న సీసీటీవీ కెమెరాలో రాత్రి 7:30 కు బాలుడు జగదీష్ ముఖం ఆచూకీ లభ్యమైందన్నారు. వెంటనే పోలీస్ సిబ్బంది నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ దగ్గరకు వెళ్లి ఆటో డ్రైవర్లకు, ప్రయాణికులకు పిల్లల ఫోటోలు చూపించి విచారించుచుండగా రాత్రి 11: 30 గంటలకు అదే ప్రాంతంలో ఇద్దరు బాలురు కనిపించారన్నారు. అనంతరం పోలీసులు పిల్లల వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి పిల్లలను అప్పజెప్పడం జరిగిందన్నారు.

**విధి నిర్వహణలో పోలీసుల ప్రతిభకు ఎస్పీ అభినందనలు**

----------

***ఫిర్యాదు అందిన వెంటనే తప్పిపోయిన ఇద్దరు పిల్లలను వెతికి వారి తల్లిదండ్రులకు అప్పగించిన పోలీస్ సిబ్బందికి ఎస్పీ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్పి సుస్మిత, నంద్యాల రూరల్ శ్రీనివాసుల రెడ్డి, మహానంది ఎస్ ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి,గోస్పాడు ఎస్సై సుధాకర్ రెడ్డి, బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్, ఏఎస్ఐలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, పోలీస్ సిబ్బంది జనార్ధన్ శేఖర్, శేషు లు తదితరులు పాల్గొన్నారు.***

# తల్లిపాలతోనే బిడ్డ ఆరోగ్యం, ఎదుగుదల

దొర్నిపాడు ఆగస్టు5పల్లె వెలుగు న్యూస్ పుట్టిన ప్రతి పిల్లకుతల్లిపాలతో ఆరోగ్యంపదిలంగఉండడంతోపాటుఎదుగుదల కూడా అదే విధంగా ఉంటుందనిఐసిడిఎస్ సూపర్వైజర్ గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షిస్తూఅన్నారు,ఆగస్టు1నుండి7వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగ బుధవారం గ్రామంలో గల అంగన్వాడి కేంద్రం నందు టీచర్ వెంకటసుబ్బమ్మ ఆధ్వర్యంలో బాలింతలు, గర్భిణీ స్త్రీలతోసమావేశంనిర్వహించారు,ఈ సందర్భంగ హెల్త్ సూపర్వైజర్ సాయి కృప మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను గురించి చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు తల్లిపాలు తాగిన పిల్లలకు రోగనిరోధకశక్తిపెరుగుతుందన్నారు, అనారోగ్యానికి పిల్లలు గురికారని వారు తెలియజేశారు అంతేకాకుండా ముర్రుపాలు తాగిన పిల్లల్లో తెలివితేటలు ఎక్కువగా ఉంటాయన్నారు పుట్టిన అరగంటలోపే బిడ్డకు తల్లిపాలు అందించాలన్నారు ఆరు నెలల తర్వాత కేంద్రాల ద్వారా అందించే బాలామృతాన్ని ఇవ్వాలన్నారు, పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు తల్లిపాలు ఇవ్వాలని వారన్నారు, తల్లిపాల వల్ల పిల్లలలో పెరుగుదల ఉంటుందన్నారు, ఐదు సంవత్సరాలలోపు పిల్లలను కేంద్రాలకు పంపించాలన్నారు అంగన్వాడి కేంద్రాలలో కార్పొరేట్ పాఠశాలల కన్నా ఉత్తమ విద్య పోషకారాన్ని అందించి విద్యను బోధిస్తున్నారు అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయలక్ష్మి హెల్పర్ అమిదాబిచిన్నారులతల్లిదండ్రులుపాల్గొన్నారు



# డి.కొట్టాలలో తల్లిపాల వారోత్సవాలు...



రుద్రవరం. పల్లె వెలుగు : తల్లి పాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని అంగన్వాడి కార్యకర్త రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. బుదవార రుద్రవరం మండలంలోని డి.కొట్టాల అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్త రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాలే పిల్లలకు అమృత తుల్యమని బిడ్డ శారీరక ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతాయి అన్నారు. పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగేలా చూడాలన్నారు. తల్లి పాల వలన బిడ్డ పలు రకాల వ్యాధుల బారిన పడకుండా ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలను మాత్రమే అందించాలని తర్వాత మంచి పౌష్టికాహారాన్ని ఇవ్వడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. బిడ్డ ఎదుగుదలకు కావలసిన ప్రోటీన్లు, పోషకాలు, మాంసకృతులు పిండి పదార్థాలన్ని సమతుల్యంగా తల్లిపాలలో లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు స్త్రీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తల సూచన మేరకు రైతులు స్వల్పకాలిక పంటలు సాగు చేయాలి..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక





ఎలినినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో గడివేముల మండలంలోని గని, ఒందుట్ల , గడివేముల గ్రామాలను శాస్త్రవేత్తలు సందర్శించడం జరిగింది.
ఎలినినో టీమ్ సభ్యులు పంట పొలాలను సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. ఎలినినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు స్వల్పకాలిక పంటలు అయిన మినుము, కొర్ర ,కంది ,ఆముదాలు సాగు చేయాలని నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు సూచించారు. వర్షం వచ్చే వరకు మొక్కలు బెట్టను తట్టుకోవడానికి 5 గ్రాములు / లీటరు నీటికి పొటాషియం నైట్రేట్ లేదా 19:19:19 పిచికారి చేసుకోవాలి.ఆగస్టు నెలలో ఖాళీగా ఉన్న పొలాల్లో కొర్ర, సజ్జ, మినుము, స్వల్పకాలిక కంది పంటలు సాగు చేస్తే తక్కువ నీటితో కనీస దిగుబడి సాధించవచ్చని తెలిపారు. ఈ సంవత్సరం వరి, మొక్కజొన్న పంటలు వేయక పోవడమే మంచిదని శాస్త్రవేత్తలు సూచించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పిఎండిఎస్ మరియు సీడ్ బాల్స్ తయారు చేసే విధానాన్ని రైతులకు చూపించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కె .అశోక్ కుమార్, పి. పూల్లి బాయి , బి .వి .రవి ప్రకాష్ రెడ్డి, వై .గౌతమి, ఎం అర్జున్ నాయక్, మండల వ్యవసాయ అధికారి ,జీకే పవన్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి మోహన్ బాబు, సుభేతుల్ల, స్వామి, విజయ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాజశేఖర్, ప్రభావతమ్మ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పై శ్రద్ధ వహించండి

## ఆర్డిఓ వెంకట శివ



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 5: రైతు సమస్యల విషయంలో సర్వేయర్లు వీఆర్వోలు శ్రద్ధ వహించాలని ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ అన్నారు. బుధవారం బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయంలో గ్రామ సర్వేయర్లు వీఆర్వోలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రైతులు తమ సమస్యలకు సంబంధించినప్పుడు దరఖాస్తులు చేసుకున్న నేపథ్యంలో వాటి పరిష్కార నిమిత్తమై త్వరితగతిన స్పందించాలని అన్నారు. రైతులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా సేవలు అందించడంలో ముందంజలో ఉండాలని అన్నారు. 22 ఏ క్రింద పెండింగ్లో ఉన్న దరఖాస్తులు ఈర్నపాడు,బండి ఆత్మకూరు గ్రామాలలో జరుగుతున్న రీ సర్వే పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజలకు సేవలు అందించడంలో అధికారులు నిర్లక్ష్య వైఖరి ని అవలంబిస్తే చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హెచ్చరించారు. సమావేశంలో తహసిల్దార్ పద్మావతమ్మ, డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు సీనియర్ అసిస్టెంట్ నరసింహులు గ్రామ సర్వేయర్లు వీఆర్వోలు పాల్గొన్నారు.



# రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం- ఇంటింటికీ ప్రచార కార్యక్రమంలో ,

**ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి ,,,,,,**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 5 ఎమ్మిగనూరు పట్టణంలోని 10వ వార్డులో నిర్వహించిన రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం ఇంటింటికీ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సూపర్ సిక్స్ హామీలు, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, అన్నదాత సుఖీభవ, దీపం-2, స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం, అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, నేతన్నల సేవలో వంటి సంక్షేమ పథకాలు, అలాగే వార్డులో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అనంతరం వార్డులో జరుగుతున్న కొత్త సీసీ రోడ్లు, డ్రైనేజీలు, స్మశానవాటిక ప్రహరీ గోడ నిర్మాణం, వీధి దీపాలు మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను పరిశీలించి, నాణ్యతతో మరియు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదనంతరం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లతో సమావేశమై రానున్న పార్టీ కార్యక్రమాలు మరియు మున్సిపల్ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప , టీడీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు, పట్టణ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, వార్డు కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 35 వార్డులో డోర్ టు డోర్ కార్యక్రమం.

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో.**





ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు ఆదోని పట్టణంలో కూటమి ప్రభుత్వం 2 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదోని నియోజవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు 35 వ వార్డులో ఎల్బీ స్ట్రీట్ లో డోర్ టు డోర్ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేదలు, రైతులు, మహిళలు, యువత, వృద్ధుల సంక్షేమానికి అనేక ప్రజా ప్రయోజన కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ఈ రెండేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించి, ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరిన తీరును తెలియజేయడమే ఈ డోర్ టు డోర్ కార్యక్రమం ఉద్దేశమన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రానున్న రోజుల్లో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఉమాపతి నాయుడు అన్నగారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రంగస్వామి నాయుడు, జిందేశంకర్, పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, రంగన్న, క్లస్టర్ 9 సజ్జత్ హుసేని, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామంజి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మార్కెట్ యాడ్ డైరెక్టర్ మనోహరయ్య, సిద్ధప్ప, కొలిమి వెంకటేష్, కేపీ సీన, గోపి, శాంతమూర్తి, నవీన్, వంశీ, లక్ష్మన్న, హర్ష, ప్రసాద్, గౌరీ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com